


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :98 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 30 - నవంబర్- 2025

## రాడార్' నిఘాలోకి యావత్ కేరళ- మంగళూరులో 'డాప్లర్' యాక్టివేట్



- కర్ణాటకలో 'డాప్లర్'- కేరళకు ఇక ఢోకా లేదు
- అత్యంత కచ్చితత్వంతో వాతావరణ సూచనలకు ఛాన్స్
- వయనాడ్ జిల్లాలోనూ శరవేగంగా రాడార్ ఏర్పాటు పనులు

ఢిల్లీ : దక్షిణ భారతదేశంలో వరదల ముప్పు ఎక్కువగా ఉండే జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మిగతా..2లో

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య, ఇంకొంతకాలం వేచి చూస్తా

- బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్న సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్
- తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్న సిద్ధరామయ్య
- అధిష్ఠానం వేచి చూడమన్నది.. ఇంకొంతకాలం వేచి చూస్తానన్న డీకే శివకుమార్




ఢిల్లీ: అధిష్ఠానం సూచనల మేరకు డీకే శివకుమార్, తాను బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయంపై చర్చించలేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఇరువురు నేతలు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని అన్నారు. కానీ ఏ విషయంపై చర్చించలేదని ఆయన వ్యాఖ్యానించారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందని ఆయన వెల్లడించారు. బీజేపీ, జేడీఎస్ పార్టీలు తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే శివకుమార్ ఉమ్మడిగా ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైన ప్రధానంగా దృష్టి సారించిందని అన్నారు. మిగతా..2లో

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు...
# డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.



న్యూఢిల్లీ: పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.

బిల్లులు ఇవే..

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు మిగతా..2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం




- మామునూరు ఎయిర్‌పోర్ట్ భూసేకరణ చివరి దశలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.
- ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని..
- తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం
- రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహావిష్కరణ
- విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సుధాకర్


మిగతాది 2లో

### కేసీఆర్ బయటకు రావడం లేదన్న కాంగ్రెస్ విమర్శలపై కేటీఆర్ స్పందన

- ★ కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారన్న కేటీఆర్
- ★ గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుందని వ్యాఖ్య
- ★ నాయకుడు ఎప్పటికైనా నాయకుడే అన్న కేటీఆర్ మిగతా..2లో



## బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై మంత్రి సీతక్క విమర్శలు

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే నిర్వహించేవారన్న సీతక్క
- ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెబుతామన్న మంత్రి



హైదరాబాద్: బీఆర్ఎస్ చేపట్టిన దీక్షా దివస్‌పై తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ నిర్వహించేవారని, అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు ఆ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని అడ్డుకునే కుట్రతోనే బీఆర్ఎస్ దీక్షా మిగతా..2లో

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. మిగతా..2లో




## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు

- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, మిగతా..2లో



## శ్రీలంకలో దిత్వా తుపాను దెబ్బకు 123 మంది బలి ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం




- 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం

అమరావతి : దిత్వా తుపాను బీభత్సంతో శ్రీలంకలో అత్యవసర పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా శ్రీలంక అంతటా ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రకటించారు. విపత్తు కారణంగా ఇప్పటివరకు 123 మంది మరణించగా మరో 130 మంది గల్లంతైనట్లు అధికారులు

# తెలంగాణ కథలో మెయిన్ విలన్ ఆ పార్టీనే

హైదరాబాద్: : 'పీసీసీ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ ఉద్యమ కాలంలో ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. ఆయన కూడా ఈరోజు తెలంగాణ ఉద్యమం గురించి, కేసీఆర్ దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం దీక్షా దివస్‌ను మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ దీక్ష, 2009 నుంచి 2023 పాలన వరకు చేసిన ఉద్యమం, స్వరాష్ట్ర సాధన, గెలుపు, పదేళ్ల సంక్షేమంపై ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమంపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే స్వయంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేస్తూ కేసీఆర్ ప్రాణం ముఖ్యమైనదని.. దీక్ష విరమించాలని వేడుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలకు గుర్తుచేస్తున్నానని అన్నారు. తెలంగాణ బిడ్డల నెత్తురుతో కాంగ్రెస్ నేతల చేతులు తడిచాయన్నారు. తెలంగాణ కథలో ముమ్మాటికీ కాంగ్రెస్ విలన్ అని, శాశ్వత శత్రువు తెలంగాణకు కాంగ్రెస్ పార్టీయే అని స్పష్టం చేశారు. కేసీఆర్ అనే మూడు అక్షరాలు లేకుంటే తెలంగాణ



లేదన్నది సత్యం అని.. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన దీక్షను తక్కువ చేసి, అవమానకరంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఈ అంశాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

ఆ 11 రోజులు భయం భయంగా గడిపాం: జగదీష్ రెడ్డి

దమ్ముంటే పది మంతి ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు..

తమను అవమానపరిస్తే ఊరుకుంటాం కానీ.. తెలంగాణను, తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరిస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ అన్నారు. హీరోలు మౌనంగా ఉంటే విలన్లు కూడా తామే హీరోలని ఫోజులు కొడతారని.. అందుకే ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ ఆనాటి ఉద్యమ ఘట్టాలను, దీక్షా దివాస్ ప్రాధాన్యతను మరోసారి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సోనియా గాంధీకి ధన్యవాదాలు చెప్పిన సంస్కారం తమదని.. సీఎం రేవంత్‌రెడ్డి మాదిరి ఏనాడూ తెలంగాణ బలిదేవత సోనియా గాంధీ అని తాము అనలేదన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ప్రతిసారీ తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ఆనాటి నుంచి ఈనాటి దాకా తెలంగాణ ప్రజాప్రతినిధులను పార్టీలో కలుపుకొని మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీనే అని.. దమ్ముంటే చేర్చుకున్న పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజలు ఉద్యమాల కోసం, ప్రజల కోసం నిలబడిన వీరులని.. 60 ఏళ్ల పాటు బానిసలుగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ నాయకులే అని తెలిపారు. తల్లి తెలంగాణను తీసేసి కాంగ్రెస్ బొమ్మను పెట్టుకున్నది కాంగ్రెస్ బానిసలే అని.. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసి తల్లి తెలంగాణ విగ్రహం బరాబర్ పెడతామని

## శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులు ఏపీకి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు

- ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంక వెళ్లిన 25 మంది తెలుగు ప్రజలు
- 'దిత్వా' తుపాను దృష్ట్యా కొలంబోలో విమానాలు రద్దు - మంత్రి లోకేశ్ చర్యలు

ఢిల్లీ: 'దిత్వా' తుపాను ప్రభావంతో శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమను భారత్‌కు తీసుకురావాలంటూ ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏడు రోజుల పర్యటన నిమిత్తం 25 మంది తెలుగు ప్రజలు శ్రీలంక వెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ ప్రజలు లోకేశ్?కు తెలిపారు. తుపాను దృష్ట్యా విమానాలు రద్దు చేసినట్లు పర్యాటకులు లోకేశ్?కు తెలిపారు. దీంతో కొలంబోలో చిక్కుకున్న



మొదటి పేజి తరువాయి

## బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై మంత్రి సీతక్క విమర్శలు

దివస్ పేరుతో నాటకాలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని ఆమె ఆరోపించారు. ఆ పార్టీ దగ్గర ప్రస్తుతం అధికారం మాత్రమే లేదని, కానీ కోట్లాది రూపాయలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటామని, లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని ఆమె విమర్శించారు. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని ఆమె స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికే ప్రాధాన్యం

హనుమకొండ, నవంబరు29 : బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. ఇవాళ(శనివారం) హనుమకొండలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 15న రవీంద్ర భారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడి శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతేకాకుండా పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి మెప్పించారు. సినిమాల్లోనే కాకుండా టీవీ రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ, గాయకులను వెలుగులోకి తెచ్చారు. ఆయన 2020 సెప్టెంబర్ 25న కన్నుమూశారు.

## కేసీఆర్ బయటకు రావడం లేదన్న

## కాంగ్రెస్ విమర్శలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదని కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అప్పుడు అసలు విషయం తెలుస్తుందని అన్నారు. తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే చోట తిరిగి తెలంగాణ తల్లిని పెట్టే బాధ్యత తమదే అన్నారు.

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు:

## సిద్ధరామయ్య, ఇంకొంతకాలం వేచి చూస్తా

2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని అన్నారు. అధిష్ఠానం ఏం చెప్పినా మేమంతా అనుసరిస్తామని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. నాయకత్వం విషయంలోనూ అధిష్ఠానానిదే తుది నిర్ణయం అన్నారు. పార్టీ పెద్దలు తనను ఇంతకాలం వేచి ఉండమని చెప్పారని, అందుకే వేచి చూశానని, ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని స్పష్టం చేశారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు... డిసెంబర్ 1 నుంచి ప్రారంభం

'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి.

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు..

## ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు



జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం - ప్రత్యేక ప్రాంతీయ జోన్లు ఏర్పాటు




రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలుంటాయన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి : సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందన్నా సీఎం తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందన్నారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారని వెల్లడించారు రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించానన్నారు. మున్సిపాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతుందని తెలిపారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అన్నారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. మరోవైపు అమరావతి నగర విస్తరణకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతోంది. దీని కోసం ఇప్పటికే కొన్ని గ్రామాలనుంచి భూసమీకరణ చేసింది. తొలి దశలో 29 గ్రామాల నుంచి భూమిని సమీకరించగా తాజాగా మరోసారి ప్రభుత్వం దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. మరోసారి అమరావతికి దగ్గరగా ఉన్న 7 గ్రామాల పరిధిలో భూసమీకరణకు ప్రణాళిక రూపొందించింది. మొత్తం 16,666 ఎకరాల భూమిని సేకరించనుంది. నూతన నిర్మాణాలు ఇవే : రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్?, రైల్వేలైన్? నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర-దక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి. ఉపాధి పెరిగే అవకాశాలు : అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపుకు స్థలాలు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతుంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్ర రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

## శ్రీలంకలో చిక్కుకున్న తెలుగు పర్యాటకులు - ఏపీకి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు

మొదటి పేజి తరువాయి



తెలుగువారిని ఆంధ్రప్రదేశ్?కు రప్పించేందుకు విద్య, ఐటీ శాఖ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణ సమన్వయం చేసి, చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా, త్వరితగతిన స్వదేశానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తన కార్యాలయానికి స్పష్టం చేశారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ నుంచి 25 మంది బృందం కొలంబో వెళ్లింది. వెంటనే స్పందించిన లోకేశ్ చర్యలు చేపట్టారు.శ్రీలంకలో 'దిత్వా' తుపాను బీభత్సం : మరోవైపు నైరుతి బంగాళాఖాతంలోని శ్రీలంక తీరంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఉత్తర - వాయువ్య దిశగా వేగంగా కదులుతోంది. ప్రస్తుతం ట్రికోమలికి వాయువ్యంగా 80 కి.మీలు, పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 330 కి.మీలు, చెన్నైకి దక్షిణంగా 430 కి.మీల దూరంలో కేంద్రీకృతమై ఉంది. దిత్వా తుపాను శ్రీలంకలో బీభత్సం సృష్టిస్తోంది. దీని ప్రభావంతో అక్కడ భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుపాను శుక్రవారం సాయంత్రానికి ట్రింకోమాలి(శ్రీలంక)కి 40 కి.మీ., బట్టికాలోవా (శ్రీలంక)కు 140 కిలోమీటర్లు, కరైకల్ (భారత్)కు 270, పుదుచ్చేరికి 380, చెన్నైకి 490 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ శనివారం అర్ధరాత్రి నాటికి లేదా ఆదివారం తెల్లవారుజాములోపు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా (ఏపీ) తీరాలను సమీపించే అవకాశముంది. ఆదివారం వరకూ తుపానుగా తీవ్రత కొనసాగించి, రాత్రికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. సోమవారం ఉదయానికి చెన్నైకి సమీపంగా వెళ్తుందని, తర్వాత తీరం వెంబడి ప్రయాణించి, సముద్రంలోనే బలహీనపడవచ్చని అంచనా వేసింది. 3 రోజుల పాటు విస్తారంగా వర్షాలు: తుపాను ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా తుపాను ప్రభావం చూపే అవకాశమున్న ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని ఈ సందర్భంగా వెల్లడించింది. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ : ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని అన్ని ఓడరేవుల్లో 2వ నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈనెల 30వ తేదీన ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ జారీచేశారు.

## శ్రీలంకలో దిత్వా తుపాను దెబ్బకు 123 మంది బలి ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం

మొదటి పేజి తరువాయి

35 శాతం గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను రక్షించేందుకు రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు.

### కొన్ని విమానాలను భారత్‌కు మళ్లింపు

శ్రీలంకలో దిత్వా తుపాను అల్లకల్లోలం సృష్టిస్తోంది. తుపాను కారణంగా పలు ప్రావిన్సులను భారీ వర్షాలు ముంచెత్తాయి. అనేక ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడి భారీగా ఆస్తి నష్టంతోపాటు ప్రాణనష్టం జరిగింది. కొన్నిచోట్ల రవాణా వ్యవస్థ స్తంభించిపోగా మరికొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పలుచోట్ల రైల్వేలైన్లు వరదల్లో మునిగిపోవడంతో రైళ్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. కొద్దిరోజులుగా కురుస్తోన్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించింది. దిత్వా తుపాను ఉవా ప్రావిన్సులోని బదుల్లా జిల్లాను అతలాకుతలం చేసినట్లు పేర్కొంది. మొనరాగాలా జిల్లాలోని కుంబుక్కన నేషనల్ స్కూల్ పూర్తిగా మునిగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. శుక్రవారం కెలాని నది ఒడ్డు మునిగిపోయిందని, వందల మందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని పేర్కొన్నారు. తుపాను కారణంగా విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నట్లు చెప్పారు. కొన్ని విమానాలను భారత్‌లోని కొచ్చి, తిరువనంతపురం విమానాశ్రయాలకు దారి మళ్లించినట్లు శ్రీలంక ఎయిర్‌లైన్స్ ప్రకటించింది.

### శ్రీలంక అంతటా అత్యవసర పరిస్థితి విధింపు

మరోవైపు శ్రీలంక అంతటా అత్యవసర పరిస్థితిని ఆ దేశ ప్రభుత్వం విధించింది. ఈ మేరకు అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ఎమర్జెన్సీని ప్రకటించారు. సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 43వేల మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. కలయోయ ప్రావిన్సులోని ఓ ప్రాంతంలో బస్సులో చిక్కుకున్న 68 మందిని ఆర్మీ బృందాలు రక్షించినట్లు పేర్కొన్నారు. వరదల్లో బస్సు మునిగిపోవడంతో దాని పైకప్పు ఎక్కిన ప్రయాణికులు దాదాపు 29 గంటల పాటు అక్కడే చిక్కుకున్నారు.

### ఆపరేషన్ సాగర్ బంధుతో భారత్ సాయం

అటు వరదలతో అతలాకుతలమైన శ్రీలంకకు భారత్ ఆపన్న



హస్తం అందించింది. ఆపరేషన్ సాగర్ బంధు పేరుతో ఆహార పదార్థాలు సహా ఇతర సహాయ సామగ్రిని కొలంబోకు తరలించింది. వాయుసేనకు చెందిన సీ130 సైనిక రవాణా విమానంతో పాటు నావికా దళానికి చెందిన ఐఎన్?ఎస్ విక్రాంత్, ఐఎన్?ఎస్ ఉదయ్?గిరి ఇందులో పాలుపంచుకుంటున్నాయి. సీ130 సైనిక రవాణా విమానంలో 21 టన్నుల సామగ్రిని కొలంబోకు తరలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టేందుకు 80 మంది ఎన్డీఆర్?ఎఫ్ సిబ్బందిని కూడా భారత్, శ్రీలంకకు తరలించింది.

## రాడార్' నిఘాలోకి యావత్ కేరళ- మంగళూరులో 'డాప్లర్' యాక్టివేట్

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగా తొలిసారిగా కర్ణాటకలో డాప్లర్ వాతావరణ రాడార్ వ్యవస్థ అందుబాటులోకి తెచ్చింది. శనివారం మంగళూరులో దీన్ని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు. ఏటా వరదలతో సతమతం అయ్యే ఉత్తర కేరళలోని కాసర్‌గోడ్, కన్నూర్ జిల్లాలు కూడా ఈ రాడార్ కవరేజీ పరిధిలోకి వస్తాయి. ఇంతకుముందు ఈ రెండు సున్నితమైన జిల్లాలు కేరళలోని తిరువనంతపురం, కొచ్చిలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌కు చెందిన రాడార్ నెట్‌వర్క్‌ల అంచున ఉండేవి. ఎట్టకేలకు మంగళూరులో డాప్లర్ వాతావరణ రాడార్ ఏర్పాటు కావడంతో, అక్కడికి సమీపంలోనే ఉన్న కాసర్‌గోడ్, కన్నూర్ జిల్లాలకు అత్యంత కచ్చితత్వంతో వాతావరణ సూచనలు జారీ అయ్యేందుకు మార్గం సుగమమైంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇప్పుడు యావత్ కేరళ రాష్ట్రం వాతావరణ రాడార్ల పర్యవేక్షణలోకి వచ్చేసింది.

### డాప్లర్ వాతావరణ రాడార్ ఏం చేస్తుంది?

వాతావరణంలో ఉండే నీటి ఆవిరి ఘనీభవించి మేఘాల నుంచి వర్షం, మంచు, వడగళ్లు కురుస్తాయి. ఈ ప్రక్రియను అవపాతం అంటారు. వర్షం, మంచు, వడగళ్లు అనేవి అవపాతంలోని మూడు విభిన్న రకాలు. అవపాతం ఎలా జరుగుతోంది? ఏ రకంగా జరుగుతోంది? ఎంత వేగంతో జరుగుతోంది? అనే విషయాలను డాప్లర్ ఎఫెక్ట్ సూత్రం ప్రకారం గుర్తించడమే డాప్లర్ వాతావరణ రాడార్ ప్రత్యేకత. ఇందులో భాగంగా రాడార్ల నుంచి వాతావరణంలోకి రేడియో తరంగాలు విడుదల అవుతాయి. రేడియో తరంగాలు పయనించే మార్గంలో వర్షపు జల్లులు, మంచు, వడగళ్లు తాకితే, ఆ



వెంటనే అవి వెనక్కి మళ్లీ రాడార్ యాంటెనాలోకి చేరుతాయి. ఆ రేడియో తరంగాలను వర్షం, మంచు, వడగళ్లలో ఏది తాకింది? ఎంత వేగంతో తాకింది? ఏ దిశలో తాకింది? అనే సమాచారాన్ని డాప్లర్ వాతావరణ రాడార్ విశ్లేషిస్తుంది. వర్షపాతం తీవ్రత, గాలి వేగం ఎంత ఉండొచ్చు? వర్షానికి కారణమయ్యే మేఘాల కదలికలు ఎలా ఉన్నాయి? అనే అంశాలపై అత్యంత కచ్చితమైన సమాచారాన్ని డాప్లర్ వాతావరణ రాడార్ గుర్తించగలదు. తుఫానులు, వర్షాలు, హిమపాతం, వడగళ్ల వానలపై ఈవిధంగా గుర్తించే సమాచారాన్నే ప్రభావితమయ్యే అవకాశమున్న రాష్ట్రాలు, జిల్లాలకు పంపిస్తారు.

### వయనాడ్ జిల్లాలోనూ డాప్లర్ రాడార్

కేరళలోని వయనాడ్ జిల్లా ముండక్కై, చూరల్‌మల పట్టణాల్లో 2024 సంవత్సరం జూలై 30న భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో దాదాపు రెండు ప్రాంతాలు పూర్తిగా నాశనమయ్యాయి. ఆ విపత్తు 200 మందికిపైగా ప్రజల ప్రాణాలను బలిగొంది. వందలాది మంది గాయపడగా, 32 మంది అదృశ్యమయ్యారు. ఈనేపథ్యంలో వయనాడ్ జిల్లా పుల్‌పల్లి పట్టణంలోని పజస్సి రాజా కాలేజీ సమీపంలో ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేరళలోని ఐఎండీ విభాగం అధిపతి నీతా కె. గోపాల్ తెలిపారు. ఈ రాడార్ ద్వారా చుట్టూ 100 కిలోమీటర్ల ఏరియాలోని వాతావరణ పరిస్థితులపై నిరంతర నిఘాను ఉంచడం సాధ్యమవుతుందన్నారు. ఈ రాడార్‌లో అమర్చేందుకు దాదాపు రూ.10 కోట్లు విలువైన పరికరాలను బెంగళూరు నుంచి తీసుకొస్తున్నట్లు నీతా చెప్పారు. క్లౌడ్ బరస్ట్‌లు, ఉరుములు, పిడుగుపాటు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాలు వయనాడ్ జిల్లాలో ఎక్కువగా జరుగుతుంటాయి. ఇకపై వీటి గురించి జిల్లా ప్రజలకు ముందస్తు సమాచారాన్ని ఇచ్చేందుకు కొత్త రాడార్ దోహదపడనుంది.

### కొల్లం, లక్షద్వీప్‌లోనూ రాడార్లు

దక్షిణాదిలోని సముద్ర తీర ప్రాంతాల ప్రజలకు ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తుగా సమాచారాన్ని అందించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా కేరళలోని కొల్లంలో అత్యధికంగా 250 కి.మీ రేంజుతో సీ-బ్యాండ్ రాడార్‌ను ఏర్పాటు చేసే ప్రణాళిక రెడీ అయింది. కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో ఉన్న మినికాయ్, అమిని దీవులలో కొత్త వాతావరణ రాడార్‌లను ఏర్పాటు చేసే ప్రతిపాదనలపైనా కేంద్ర సర్కారు ఆమోద ముద్ర వేసింది. వీటి ఏర్పాటు ప్రక్రియ పూర్తయితే నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యే తేదీలపై మరింత కచ్చితత్వంతో ముందస్తు సమాచారాన్ని గుర్తిస్తారు. అరేబియా సముద్రంలోని అల్పపీడన ప్రాంతాలపై, అందులో ఏర్పడే తుఫానుల కదలికలపైనా ముందస్తు అలర్ట్‌లను ఇవ్వగలుగుతారు. దీనివల్ల సముద్ర తీర ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణ నష్టాలు గణనీయంగా తగ్గుతాయి.

## నేషనల్ పార్క్‌లో హాఫించ్ పక్షి సందడి- బర్డ్ లవర్స్ అంతా ఫిదా!

చల్లని ప్రదేశాలలో మాత్రమే కనిపించే హాఫించ్- కార్బెట్ నేషనల్ పార్క్ లో ప్రత్యక్షం

ఎక్కడైనా ఒక అరుదైన జాతి పక్షి లేదా జంతువు కనిపిస్తే జంతుప్రేమికులకు పండగే. అలాంటి ఒక అరుదైన పక్షి ఉత్తరాఖండ్?లోని ప్రపంచ ప్రఖ్యాత కార్బెట్ నేషనల్ పార్క్?లో కనిపించింది. ఐరోపా, తూర్పు ఆసియా, ఉత్తర ఆఫ్రికాకు చెందిన ఈ హాఫించ్,? బర్డ్? లవర్స్?ను ఆకట్టుకుంటోంది. కార్బెట్ పార్క్?లో ఈ అద్భుతమైన వలస పక్షి అకస్మాత్తుగా కనిపించడం వల్ల అటవీ అధికారులు, పక్షి ప్రేమికులు సంతోషిస్తున్నారు.

కెమెరాతో బంధించిన వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్

వైల్డ్?లైఫ్ ఫోటోగ్రాఫర్ ప్రశాంత్ కుమార్ నవంబర్? 23న ఢేలా జోన్‌లోని జంగిల్ సఫారీ చేస్తుండగా 'షికారి కువాన్' సమీపంలో ఈ పక్షిని చూసి, అది ఒక అరుదైన జాతికి చెందినదిగా గుర్తించారు. అదే సమయంలో తన లెన్స్‌లో ఈ పక్షిని బంధించారు."ఈ జాతి సాధారణంగా చాలా చల్లని ప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది ఐరోపా?, ఉత్తర, పశ్చిమ ఆసియా ప్రదేశాలకు చెందింది. ఇది యూరప్,అనుకూలమైన వాతావరణం కలిగి ఉన్న ఆసియాలో సంతానోత్పత్తి చేస్తుంది. ఇంతకు ముందు పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్?లో హాఫించ్ ?రెండు సార్లు కనిపించింది. అది 1908లో ముజఫరాబాద్‌లో ఒకసారి అలాగే 2017లో అలియాబాద్‌లో రెండోసారి కనిపించింది. ఆ తర్వాత ఇప్పుడు కార్బెట్‌లో కనిపించడం మూడోసారి"

–రామ్‌నగర్ ఫోటోగ్రాఫర్ ప్రశాంత్ కుమార్

అధికారిక జాబితాలోకి!

ఈ పక్షి సాధారణంగా గుంపులోనే ఉంటుంది. కానీ, ఇప్పుడు తన గుంపు నుంచి తప్పిపోయి ఇక్కడికి చేరుకుని ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. కార్బెట్ టైగర్? రిజర్వ్?(సీటీఆర్)వారు హాఫింగ్ పక్షి? ఉనికిని నిర్ధరించారు. దాంతో పార్క్?లో కనిపించే పక్షి జాతుల అధికారిక జాబితాలోకి పక్షిని చేర్చాలని నిర్ణయించారు. ఆ పక్షి దేశంలోని ఏదైనా జాతీయ ఉద్యానవనంలో కనిపించడం ఇదే తొలిసారి. అందుకే ఈ దృశ్యం సందర్శకులకు చాలా ప్రత్యేకంగా నిలిచింది.

హాఫించ్ లక్షణాలు

హాఫించ్ ఒక దృఢమైన, ఆకర్షణీయమైన పక్షి. దీని పొడవు సుమారు 18 సెంటీమీటర్లు ఉంటుంది. రెక్కల విస్తీర్ణం 29 నుంచి 33 సెంటీమీటర్లు కలిగి ఉంటుంది. ఇది ప్రధానంగా గట్టి విత్తనాలు, బెర్రీలను తింటుంది. వీటిలో ఆడ పక్షి కంటే మగ పక్షి ఈకలు ప్రకాశవంతంగా ఉంటాయి. దాని గుంపు ప్రవర్తన, గట్టి విత్తనాలను పగలగొట్టే సామర్థ్యం, వీటికున్న ప్రత్యేక లక్షణాలు. వాటి కారణంగానే ఇవి ఇతర పక్షుల కంటే ప్రత్యేకంగా ఉంటాయి.

అధికారులు ఏమంటున్నారంటే

సీటీఆర్? ఎస్?డీఓ అమిత్ గ్వాసకోటి మాట్లాడుతూ, "కొన్ని ఆసియా సమూహాలు శీతాకాలంలో దక్షిణానికి వలసపోతాయి. అలస్కాలోని పశ్చిమ దీవులలో దీనిని అరుదైన, సంచార జాతిగా పరిగణిస్తారు. కార్బెట్‌లో హాఫించ్‌ను మొదటిసారి చూడటం

# అయ్యప్ప ఆలయంలో మహా అన్న ప్రసాదం



**అక్షర విజేత /పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణంలోని హరిహరసుత అయ్యప్ప ఆలయంలో శనివారం రఘు రాజిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాపూరావు గురుస్వామి, దేశపతి గురుస్వామి, కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చాట్ల రజినీకాంత్, బండారి యాదగిరి, తదితరు స్వాములు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్త మన్నూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ను జరుపుకున్నారు. తహసిల్దార్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, పౌర హక్కుల కు సంబంధించిన చట్టాలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం, వాటి పై అవగాహన, పౌరు లందరూ తమ హక్కులను తెలుసుకొని, వాటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్యాంసుందర్,జంగుబప్పు, పోలీస్ శాఖ అధికారులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలి

బృంగి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రతి విద్యార్థి కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బృంగి పాఠశాలలో మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించాలనే సదుద్దేశంతో బృంగి ఇంటర్నేషనల్ పాఠశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించామని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులు కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, శివప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన 16వ జిల్లా అదనపు జడ్జ్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి



**అక్షర విజేత షాద్నగర్ :** ఎస్. స్వాతి రెడ్డిని ఘనంగా సన్మానించిన స్కూల్ యాజమాన్యం. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థులు. షాద్నగర్ పట్టణ రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వానాన్ని అందుకొని వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవానికి హాజరైన న్యాయమూర్తి ఎస్. స్వాతి రెడ్డి ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి సత్కరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు, అక్కడకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల రక్షణ చట్టం, బాల్యవివాహాల చట్టం, మరియు సీనియర్ సిటిజన్ ల చట్టంపై న్యాయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 'దీక్షా దివస్'



**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అదేవిధంగా జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు రాష్ట్ర ప్రజల కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, బీఆర్ఎస్ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ లక్ష్యాలను మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణా రావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసే అభ్యర్థులకు పలు సూచనలు చేసిన అధికారులు,పోలీసులు



**అక్షరవిజేత,రాయికోడ్ :** గ్రామ పంచాయతీ 2వ విడత ఎన్నికల్లో భాగంగా ఆదివారం నుండి నామినేషన్ ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల అధికారులు, పోలీసులు నామినేషన్ వేసే అభ్యర్థులకు శనివారం పలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఎంపీడీఓ మసూద్ షరీఫ్ మాట్లాడుతూ మండలంలోని 4,5 గ్రామాలను కలిపి ఒక క్లస్టర్ గా విభజించి మొత్తం 7 నామినేషన్ కేంద్రాలను నిర్ణయించడం జరిగిందని,ఆయా గ్రామల పరిధిలోని నామినేషన్ కేంద్రాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల నిర్ణీత సమయంలో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సంబంధిత పత్రాలతో నామినేషన్ దాఖలు చేయాలని మరియు నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని అలాగే నామినేషన్ వేసే అభ్యర్థి జనసమూహంతో ర్యాలీగా వచ్చేటట్లు అయితే ముందుగానే తహశీల్దార్ అనుమతి పొందాలని తెలిపారు, ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలోకి నామినేషన్ వేయుటకు వచ్చిన వ్యక్తి తో పాటు కేవలం ఇద్దరినీ మాత్రమే అనుమతి ఉన్నందున మిగతా వాళ్ళు,వారి వాహనాలు కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఉండాలని సూచిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

# విద్యార్థి చదువు అంటరానితనాని రూపు మాపూ

మండల రెవెన్యూ అధికారి ఆర్ ఐ రాములు, కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నబావి మండల పరిధిలోని బెక్కె%శీ% గ్రామంలో శనివారం ఉదయం పౌరహక్కుల దినోత్సవం మండల అధికారులు,గ్రామ షెడ్యూల్డ్ కులాల ప్రజల మధ్య ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మండల రెవిన్యూ అధికారి ఆర్.ఐ రాములు మాట్లాడుతూ మీకు గ్రామంలో అంటరానితనానికి సంబందించి ఎలాంటి సమస్యలున్నా రెవిన్యూ మరియు పోలీస్ అధికారులకు తెలియజేస్తే మీ సమస్యలను పరిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. అనంతరం కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క షెడ్యూల్ కులాల విద్యార్థి చదువుకుని చైతన్య వ%శీ%తులైతే ఇలాంటి అంటరానితనం అనే పదాన్ని డిక్షనరీ నుంచే శాశ్వతంగా తొలగించవచ్చు అని వారు అన్నారు .దేశంలో ఈ సమస్య నుంచి 90% బయటపడగలిగాము. ఇంకా 10% మాత్రమే అప్పుడప్పుడు కనపడుతుంది ప్రతి ఒక్కరు అక్షరాస్యులైతే ఆ పది శాతాన్ని కూడా రూపుమాపగలం. ఆ రోజుల్లో దళితులు పడ్డ కష్టాలు నష్టాలు పడ్డ కష్టాలు అనుమానాలను అనుభవజ్ఞులైన పెద్దలు చెప్తుంటే వింటూనే ఉంటాము. మిగతా కులాల వాళ్ళు అంతా కలసి మిమ్మల్ని మంచి నీళ్ల బావుల దగ్గరికినీళ్ల కోసం రానివ్వకపోవడం,వారిని ముట్టుకోక దూరంగా ఉంచడం కులం పేరుతో దూషి%శీ%చడం వాళ్ళచేత అడ్డమైన నీచపు పనులు చేయించడం సాటి మనుషుల్లా కాకుండా హీనంగా చూడటం లాంటి పనులు చేసేవారని విన్నాము. అయితే, ఈనాడు విద్యతో వచ్చిన వివేకం ఆలోచనలో వచ్చిన విచక్షణ జ్ఞానం వలన అలాంటి దురాచారాలకు చాలా వరకు దూరమై ఇంచుమించు అన్ని గ్రామాలలో అందరు కలసి మెలసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి కలసి కట్టుగా కృషి చేయడం అభినందించదగిన విషయం. ఈ మార్పు అంతా ముఖ్యంగా ఒక్క విద్య ద్వారానే వచ్చింది. విద్యకు అంతటి శక్తి ఉంది. పౌరహక్కుల దినోత్సవం ప్రారంభం నుంచి ఈనాటి వరకు ప్రతినెలా క్రమం తప్పకుండ ప్రతినెలా ఏదో ఒక గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి వెళ్తుంటాను. కానీ,ఏ ఒక్క ఊరిలో కూడా మా ఊర్లో అంటరానితనం పాటిస్తున్నారు అని ఏ ఒక్కరు కూడా చెప్పకపోవడం సమాజంలో వచ్చిన మార్పుకు నిదర్శనం. ఇకముందు కూడా గ్రామస్తులందరు ఇలాగే కలసి,మెలసి ముందుకు సాగి గ్రామాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పెద్దలు,యువత స్పందించి అంటరానితనం పట్ల తమ అనుభవాలు అభిప్రాయాలు క్లుప్తంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారీ ఆర్.ఐ రాములు,కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు,యువత,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల సిద్ధాంతాలు- వ్యవస్థీకృత నేరాలు

మావోయిస్టు అంటే... కొనసాగుతున్న ఆధునిక సాంకేతిక యుగంలో దాని అర్థం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. వ్యవస్థలో జరిగే లోపాలను సరిదిద్దే సిద్ధాంతాలను అనుసరించే కార్యకర్త. ఈ మావో సిద్ధాంతం చైనా నుంచి వచ్చి భారత్ లో కమ్యూనిస్టుగా, నక్సలైట్స్ గా బలపడింది. వీరు సిద్ధాంతాన్ని మోసి వ్యవస్థలోకి బలంగా తీసుకువెళ్లే కార్యకర్తలు. సాయుధ తిరుగుబాటు, సామూహిక సమీకరణ, వ్యూహాత్మక పొత్తులు, ప్రచారంతో కొనసాగే విధానం. మన దేశంలో మావోయిజం.. నక్సలైట్ ఉద్యమాలకు దగ్గరా ఉంటుంది. మన దేశంలో మావోయిస్టులు అటవీ సంపదకు రక్షణ, ఆదివాసీలకు అండగా ఉండటంలో ప్రాముఖ్యులు. వ్యవస్థలో జీవన విధానంపై, బడుగు, పేదలపై నేరాలు అరికట్టేందుకు ఎక్కువగా మావోయిస్టులు పనిచేస్తుంటారని అటవీ జాతుల అపారమైన నమ్మకం. సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ముందుకెళ్లడంలో ధైర్య సాహసాలు చేస్తున్నారంటే దానికి మూలం మావోయిస్టులే. నాణ్యమైన పకృతి పరివార్ నుంచి గ్లోబల్ సొసైటీలోకి వచ్చి జీవించడం అటవీ జాతులు, ఆదివాసీలకు సాధ్యం కానిదే. వాళ్ల అవసరాలు, జీవనం అడవితో ముడిపడే ఉంటుంది. తరతరాలు సంపదను రక్షించుకోవడమే తప్పితే దాన్ని సంపాదించుకోవడం గ్లోబలైజేషన్ లోకి తేవాలనుకునే స్వార్థపూరిత ఆలోచనలకు దూరం. కాగా నేరంగా భావిస్తారు. అలాంటి ఆదివాసీలను గ్లోబల్ మార్కెట్ తో ముడి పెట్టాలనుకోవడం సరికాదు. అలాంటి జీవనాన్ని ముందుకు తీసుకెళ్లడము మావో యిస్టు సిద్ధాంతాలు భాగమే. అయితే మావోయిస్టులో నమ్ముకున్న సిద్ధాంతాల ప్రభావం ...

వ్యవస్థలో జరిగినటువంటి నేరాలు, పేదలపై అరాచక ధోరణలపై మండి వ్యతిరేకంగా పుట్టుకొచ్చే పకృతి ప్రక్రియే మావోయిస్టు, నక్సలైట్ గా పరిగణించి... యువత, ప్రభావిత వ్యక్తులు ఆకర్షితులయ్యావారు. వ్యవస్థలో నేరాలకు వ్యతిరేకంగా సమసమాజం కోసం, మార్పు కోసం ప్రణాళికలు వేసుకొని వ్యవస్థకు, సమాజానికి దూరంగా ఉంటూ ఒక రకంగా పరిష్కార మార్గం కనిపెట్టుకునేవాళ్ళు. అడవిలో ఉన్న మావోయిస్టులో సిద్ధాంతానికి కట్టుబడి అపారమైన నమ్మకంతో కొన్ని మాసాలకు గురైన అవకాశాలు ఉన్నాయి. మావోయిస్టు సిద్ధాంతాన్ని దైవంగా భావించే ఆదివాసీలపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మావోయిస్టులకు కాలం కలిసి రాలేదు. యువత ను ఆకర్షించి బలగాన్ని తయారు చేసుకోవడంలో విఫలం కనిపిస్తోంది. వ్యవస్థీకృత నేరాలపై యుద్ధం చేయాల్సిన మావోయిస్టులు ఇప్పుడు మావోయిస్టు సిద్ధాంతాలపైనే యుద్ధం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా పేదరికం నుంచి వచ్చిన యువత విద్య విషయంలోనూ, ఆర్థికపరమైన విషయంలోనూ, మానవతా విషయంలోనూ అన్యాయానికి గురైతే... పరిష్కార మార్గంగా మావోయిస్టులుగా, నక్సలైట్స్ గా ఆకర్షితులై ఉండేవాళ్ళు. కానీ ఇప్పుడు ఆర్థిక బలం కోసం పాటుపడాలనే ఆలోచననే పదిలంగా పెట్టుకున్న పరిస్థితి. అడవిలో సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మావోయిస్టులు అడవి నుంచి పోరాటం కొనసాగిస్తూ ఉంటే... మరో పక్క సిద్ధాంతాలను మోసుకెళ్లాల్సిన కార్యకర్తలు.. ఆర్థిక స్థితిని, సౌకర్యాలను, సంపన్న జీవనాన్ని అనుభవిస్తున్నారు. అనేక పదవుల్లో కొనసాగుతున్నారు. అడవుల్లో నిజమైన నక్సల్స్ పోరాటంతో సతమతమవుతుంటే అర్బన్ నక్సలైట్లుగా చలామణి అవుతున్న కొందరు సిద్ధాంతాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. అందుపుచ్చుకుంటున్నా ఆధునిక టెక్నాలజీ యుగంలో మావోయిస్టులు అడవిలోనే ఉంటూ దోపిడీ వ్యవస్థపై యుద్ధం చేయాలని అంటే ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమే. పైగా మావోయిజం బలహీనతను పసిగట్టిన ఆయా ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకుంటున్నారు. మావోయిస్టులుగా చేరిన యువత సరైన దృక్పథంతో ముందుకెళ్ల కపోవడం, సిద్ధాంతంలోని నిలకడతనాన్ని గమనించకపోవడం మావోయిస్టులకు ఎదురుదెబ్బనే చెప్పాలి. మావోయిస్టులు అడవిని వీడి... జనంలోనికి వచ్చి ప్రత్యక్షంగా పోరాటాన్ని ప్రదర్శించినట్లయితే... సిద్ధాంతాన్ని నిలబెట్టుకోవాల్సిన వాళ్ళు అవుతారు. మరో మారు యువతకు ఆకర్షితులుగా ఉంటారు. ప్రస్తుతం యువత మావోయిస్టులుగా నక్సలైట్లుగా చలామణి అవ్వాలని ఉద్దేశంలో ఉండటం లేదు. ఆర్థికంగా సంపాదనను పెంచుకోవాలన్న తపన బలంగా పెట్టుకుంటున్నారు. మానవతా దృక్పథాన్ని సైతం తాకట్టు పెట్టైనా సరే ఆర్థిక నేరానికి దగ్గరవుతున్నారు. సిద్ధాంతానికి ఉన్న బలం వ్యవస్థలోని ఆర్థిక నేరంతో పోటీపడే బలం లేకుండా ఉంది. మరోవైపు కేంద్రం 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని బహిరంగ ప్రకటన చేస్తోంది. ఇప్పటివరకు కొందరిని అనుమానస్పద ఎన్కౌంటర్లతో మట్టుపెట్టినా... అందులో అమాయకమైన ప్రాణాలు ఎన్నో ఉన్నాయి. వాళ్ళేవ్వారూ మావోయిస్టులు కారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వెనుక ఆంతర్యం మాత్రం మావోయిజం ఏమాత్రం కాదు. ఆదివాసులను అడవికి దూరం చేయాలనే లక్ష్యమే ప్రథమంగా ఉంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలకు ఉన్న ధైర్యాన్ని నిర్వీర్యం చేసేలా పన్నాగాలు రచిస్తున్నారు. పేరుకు మాత్రం మావోయిజమే కానీ...

అటవీ సంపదను కార్పొరేట్లకు దగ్గర చేసేందుకు ఆదివాసీలను టార్గెట్ చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను టార్గెట్ చేస్తున్న కేంద్రం.... ఆదివాసీలు, మావోల మధ్య పరోక్ష యుద్ధం చేయిస్తోంది. అనుమానాస్పద ఎన్కౌంటర్లలో ఒకపక్క రాలిపోతుంటే.. మరోపక్క మావోయిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకున్న ఆదివాసీలతోనే మావోయిస్టుల జాడను దొరకపట్టే పన్నాగాలను ప్రయోగిస్తోంది. అవసరమైన చోట ఆదివాసీ అమాయకులనే మావోయిస్టులుగా చిత్రీకరిస్తోంది. కేంద్రం నిజమైన లక్ష్యం కార్పొరేట్లకు భూములను కట్టబెట్టి ఇవ్వడం.. దీనికోసం అటవీ ప్రాంత ఏరియాలను లక్ష్యంగా చేసుకొని అక్కడ జీవన విధాన మూలాలు గుర్తించి ఓ అడుగు ముందుకేస్తోంది. అడగని స్వాధీనం చేసుకుని భూములను కట్టబెట్టాలి అంటే ప్రజానీకాన్ని తరలించాల్సిందే... అలా చేయాలి అంటే మూలమైన మావోయిస్టు సిద్ధాంతాన్ని నిర్వీర్యం చేయాల్సిందే అందుకే పలు రకాల ఆపరేషన్ల పేరుతో అమాయకులను ఆదివాసీలను టార్గెట్ చేస్తోంది కేంద్రం. మావోయిస్టులు తమ నాణ్యమైన సిద్ధాంతంలోకి చచ్చుకుచ్చిన నాసిరకపు ఆలోచనలను పసిగట్టి... సిద్ధాంతాన్ని మోసే కార్యకర్తల జీవన విధానాలను గమనించి... స్వయంగా జనంలోకి రావాల్సిందే. ఆర్థిక, వ్యవస్థీకృత నేరాలు, లోపాలపై ప్రత్యక్షంగా పోరాటం చేస్తే ప్రస్తుత యుగంలో మావోయిస్టుల మనుగడ ఉంటుంది. దేశంలో దూసుకునేందుకు వచ్చిన బ్రిటిష్ వాళ్లపై చేసే పోరాటం, కాకతీయ, నిజాం పాలనపై చేసే పోరాటం మాదిరి కేంద్రం కొమ్ముకోస్తున్న ప్రధాని అంబానీలపై మావోయిస్టుల ప్రత్యక్ష యుద్ధం చేయాలి. అప్పుడే సమ సమాజంలో యువత, ఇతర వ్యక్తులను తమ వైపు ఆకర్షితులను చేసుకునే ఛాన్స్ ఉంటుంది.

పట్ట. హరి ప్రసాద్, రైటర్
ఫోన్: 8790 84 3009

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు.

కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి.

భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు దయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందించాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తిని ఆధునికరించాలి







నీరాను ప్రభుత్వమే ప్రచారం చేయాలి.

మద్యం వల్ల జరిగే నష్టాలపై ప్రభుత్వం ప్రచారం చేపట్టాలి.

కుల, మతాల మధ్యపై చిచ్చు పెడుతున్న బిజెపి...

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రతినిధుల మహాసభను ప్రారంభించిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కల్లు గీత వృత్తిని ఆధునికరించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో ) జరిగిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య కుల, మత చిచ్చు పెడుతూ ఐక్యంగా ఉన్న దేశ ప్రజలలో అశాంతిని నెలకుతుందన్నారు. రాజ్యాంగం మీద దాడి, జర్నలిస్టుల మీద దాడి, ప్రశ్నించే గొంతుల మీద దాడి జరుగుతుందన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. భూమి, భుక్తి, విముక్తికై జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటి గడ్డ సూర్యాపేటలో కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుపుకోవడం స్ఫూర్తిదాయక%శీ% అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికి భూమి, గీసే వాడికే చెట్టు అనే నినాదం ఆనాడే పుట్టిందన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.

### కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని వీరికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ ఆయన మాట్లాడుతూ లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ (వర్ధిల్లి బుచ్చి రాములు నగర్ లో) హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలకు హాజరైన ప్రతినిధులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. ముగ్గురు డాక్టర్లు వచ్చిన ప్రతినిధుల ఆరోగ్యాన్ని పరిశీలించి, తగిన టెస్టులు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకుముందు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ సూచికంగా కల్లుగీత కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు పామన గుండ్ల అచ్చాలు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి గీత సంగం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం పూలమాల వేసి నివాళి అర్పించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బాలగాని జయరాములు, ఎస్ రమేష్ కుమార్, మడ్డి అంజిబాబు, బుర్ర స్వప్న అధ్యక్ష వర్గంగా వ్యవ్య రించారు. సంతాప తీర్మానాన్ని కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో కౌడిన్య అమెరికన్ ఆఫ్ నార్త్ ఇండియా అసోసియేషన్ చైర్మన్ నాతి శ్రీనివాస్ గౌడ్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల్ల బాలకృష్ణ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్,బ్యాండు, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాంత కుమార్ పాల్గొని సౌహార్ద సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, బూడిద గోపి, ఉషా గాని వెంకట నరసయ్య, ఎల్గూరి గోవింద్,బండ కింది అరుణ్, గాలి అంజయ్య, బైరు నరేందర్, చింతల మల్లేష్, భీమ గాని అంజయ్య, కక్కిరేణి సత్యనారాయణ, మడ్డి అంజిబాబు, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, బత్తుల జనార్దన్, బోడ పట్ల జయమ్మ, మద్దెల జ్యోతి, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, సాయికుమార్, బట్టిపల్లి నాగ మల్లయ్య, గుండ గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఎస్ కాలనీలో రోడ్డును ప్లాట్‌గా మార్చే ప్రయత్నం




GOVERNMENT OF TELANGANA
REGISTRATION AND STAMPS DEPARTMENT

From
The Sub-Registrar,
Vallabhnagar
Medchal-Malkajgiri District.

Sir,

Sub: SRO Vallabhnagar – Registration and Stamps Department – Protest Petition – requested to stop the registration of property Plot No.10 in Survey No.163 admeasuring 130 sq yards Situated at Macha Bollaram Village – Regarding.

Ref: Protest Petition from R.Pratap Dt.15/11/2025.

Therefore you are informed that you may seek redressal in the Court of Law if so advised.

Yours faithfully
Sub-Registrar,
Vallabhnagar.

To
Mr R.Pratap,
MES Colony,
Macha Bollaram

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లాలోని మచ్చబొల్లారం 133వ డివిజన్‌లో ఉన్న ఎంఈఎస్ హౌసింగ్ కాలనీలో రహదారి ఆక్రమణ, నకిలీ పత్రాల తయారీ వంటి తీవ్రమైన అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయంపై ఎంఈఎస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందజేశారు. సొసైటీ వివరాల ప్రకారం, అసలైన లేఅవుట్‌లో ప్లాట్ నెంబర్ 10%-%11 మధ్య 30 అడుగుల రహదారి స్పష్టంగా ఉన్నప్పటికీ, నకిలీ పత్రాలు, ఫోర్జరీ డాక్యుమెంట్ల సహాయంతో రోడ్డును ప్లాట్‌గా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ అక్రమాలతో కాలనీ రహదారి పూర్తిగా సంక్షోభంలో పడిపోయి, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదుతో పాటు అసలు లేఅవుట్ మ్యాపులు, సర్వే కాపీలు, ఫోటోలు అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అసలు లేఅవుట్ ప్రకారం రహదారి పునరుద్ధరణ చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# జోసఫ్ మృతి సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం.



**అక్షర విజేత ఖమ్మం:-** రిటైర్డ్ లెక్చరర్, బివికె మాజీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, కెవిపిఎస్ సీనియర్ నాయకులు ఇనపనూరి జోసఫ్ శనివారం తెల్లవారుజామున ఖమ్మంలోని ఆయన ఇంటి వద్ద అకాల మృతికి చింతిస్తూ ఆయన భౌతికాయానికి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా సామాజిక, ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించి అభ్యుదయ సాహిత్యాన్ని కొత్త తరానికి చేరవేయడంలో ఎనలేని కృషిచేసిన ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని వారు వాపోయారు.

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

నవీన్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్నమల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్







**అక్షర విజేత ఖమ్మం:-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18% ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు, మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ మరియుతదితరులు పాల్గొన్నారు.

# ఇరుగు బి పొరుగు ల సఖ్యత , హక్కుల అమలు తోనే ఆదర్శ సమాజం

రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఇరుగు పొరుగు మధ్య సఖ్యత , వారి హక్కుల నిష్పక్షపాత అమలు తోనే ... ఆదర్శ ఇరుగు బి పొరుగు ల ఆదర్శసమాజంఏర్పడుతుందని పలువురు వక్తలు అన్నారు. ఆదర్శ పొరుగు వారు - ఆదర్శ సమాజం రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల సందేశం జమాఅతె ఇస్లామీ హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) ప్రచార ఉద్యమంలో భాగంగా స్థానిక కార్యాలయంలో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనాబ్ రషాదుద్దీన్ అధ్యక్షతన ముస్లిం మేధావులు రౌండ్ టేబుల్ సమావేశం లో పలువురు వక్తలు మాట్లాడారు. తొలుత ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, పక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న జనం పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించాలన్నారు. మరొక ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు జఫర్ అలీ మతీన్ మాట్లాడుతూ సత్సమాజ నిర్మాణం కావాలంటే, శాంతియుత , సమైఖ్య జీవనం కొరకు , ప్రతి ఒక్కరు సత్ ప్రవర్తన , పొరుగు వారిపట్ల సత్ సంబంధాలు కలిగి ఉండాలి అని కోరారు . డిజిటల్ ప్రపంచంలో ఇతరుల భావాలను గౌరవిస్తూ పిల్లలకు పొరుగువారి హక్కులను బోధించడం, వారికి తినుబండారాలు, ఆట వస్తువుల విషయంలో పక్కవారిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. దేర్ సెక్రెటరీ డాక్టర్ ఫయాజ్ మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ నిర్వహించిన పొరుగు వారి హక్కుల ఉద్యమం వలన పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడతాయని అన్నారు . చివరిగా సభధ్యక్షులు జనాబ్ రషాదుద్దీన్ మాట్లాడుతూ సమాజంలో సఖ్యత, సత్సంబంధాలు, మానవతా విలువలను పెంపొందించేందుకు జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా పది రోజుల పాటు 'ఆదర్శ పొరుగు %-% ఆదర్శ సమాజం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది. పొరుగువారి పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండడం ఇంకా మన పిల్లలకు కూడా అదే శిక్షణ ఇవ్వడం, మంచి పొరుగు వారిగా మారడం - మంచి పొరుగు వారిగా మార్చుకోవడం అదే నిజమైన దైవభక్తి, వేగవంతమైన పట్టణ జీవితం, అపార్ట్‌మెంట్ సంస్కృతి వంటి పరిణామాల వల్ల, ఒకప్పుడు కుటుంబంలా ఉన్న పొరుగువారితో సంబంధాలు మెల్లగా కోల్పోయాయని అన్నారు. ఈ ఉద్యమం పొరుగు వారి మధ్య నైతిక విలువలు మానవ బంధాలు బలపడేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ ,జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం,ఐట రీజనల్ సెక్రెటరీ, మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ జేమ్స్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ నసీరుద్దీన్ , విద్యావంతులు పాల్గొన్నారు.

# వలస దేశాలపై నిషేధం: వివేకాన్ని కోల్పోయిన ట్రంప్ దురహంకార ప్రకటన



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జారీ చేసిన 19 దేశాల పౌరులపై శాశ్వత వలస నిషేధం ప్రకటన, అమెరికన్ రాజకీయాలలోని ప్రాథమిక విలువలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ట్రంప్ చేసిన ఈ ప్రకటన, తీసుకున్న నిర్ణయం అమెరికా దేశ భద్రత కంటే,అతని మానసిక సంకుచిత, జాత్యహంకార రాజకీయ వైఖరిని వెల్లడి చేస్తుంది. విధాన సంస్కరణల కంటే వైరుధ్యాలను ప్రతిబింబిస్తుంది. ట్రంప్ తన ప్రకటనలో అఫ్గానిస్థాన్, సోమాలియా, ఇరాన్, వెనిజువెలా తదితర దేశాల పౌరులను సామూహికంగా క్రిమినల్స్ గా ముద్ర వేసిన విధానం ఆందోళనకు కారణమైంది. మొత్తం జనాభాను ఒకే కత్తితో కత్తిరించే ఈ పద్ధతి వివేకహీనమైనది,జాతి వివక్షతకు దారితీస్తుంది. నిజానికి, అమెరికాలోని చట్టం మరియు భద్రతా సంస్థలు వ్యక్తిగత నేరాలకు వ్యక్తిగతంగా జవాబు చెప్పే విధానాన్ని అనుసరిస్తాయి. అంతే కానీ, మొత్తం ఒక దేశ సామూహిక ప్రజానికానికి శిక్షను విధించటం సహేతుకం కాదు. ట్రంప్ విసిరిన ఆరోపణలు రాజకీయాలను మరింతగా దిగజార్చే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. వలస విధానం ఒక సంక్లిష్టమైన విషయం, దీనికి సూక్ష్మమైన అవగాహన, సమతుల్య విధానం అవసరం.మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఒకే సంతకంతో వేలాది మందిని అమెరికా లోకి అనుమతించారన్న ఆరోపణ వాస్తవికతను మించిన రాజకీయ వ్యాఖ్యానంగా కనిస్తుంది. సాంస్కృతిక నాశనం గురించిన భయాలు కూడా అతిశయోక్తితో కూడుకున్నవి. అమెరికా ఎప్పటికీ వలసల దేశంగా ఉండి, వివిధ సంస్కృతులు దాని సామాజిక తనువులో కలిసిపోయే శక్తినే అమెరికా ప్రాధాన్యతగా మార్చుకుంది. ఈ సంస్కృతుల మధ్య సమన్వయ దృష్టే అమెరికన్ సమాజానికి బలాన్నిచ్చింది, అంతే కానీ అమెరికాను నాశనం చేయలేదు. వలస దేశాల ప్రజల పై నియంత్రణలు విధించడం కూడా ఆర్థిక వాస్తవాలతో పొంతన లేనిది. అమెరికా ఆర్థిక వ్యవస్థ విదేశీ కార్మికులు, వ్యవసాయదారులు, ఇతర సాంకేతిక నిపుణులపై గణనీయంగా ఆధారపడి ఉంది. ఈ నిషేధం అనేక రంగాలలో కార్మిక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. నేషనల్ గార్డ్స్ పై దాడి వంటి వ్యక్తిగత సంఘటనలను సామాన్యీకరించి(జనరలైజ్ చేసి), మొత్తం జనాభాపై నిషేధం విధించడం రాజకీయాలలో అత్యంత ప్రమాదకరమైన ధోరణి . భయాన్ని వ్యాప్తి చేయడానికి, వివేచనారహిత మద్దతు సంపాదించడానికి ఒక సాధనంగా మారుతోంది. ట్రంప్ వయసు మరియు ఆరోగ్య స్థితిపై న్యూయార్క్ టైమ్స్ కథనం ఈ చర్చకు మరొక కోణాన్ని జోడిస్తుంది. నాయకుడి శారీరక మరియు మానసిక సామర్థ్యం దేశం యొక్క భవిష్యత్తును నిర్ణయించే విధానాలపై ప్రభావం చూపే అంశంగా మారడం ఆందోళన కలిగించేదే. గ్రీన్ కార్డు దరఖాస్తుదారులను ఇంటర్వ్యూలకు పిలిచి అరెస్టు చేసిన సంఘటనలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ చర్యలు న్యాయ వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలను ఎత్తిపడుతున్నాయి. ప్రతి వ్యక్తికి న్యాయం లభించే హక్కును అమెరికన్ రాజ్యాంగం హామీ ఇస్తుంది. వెనిజువెలాలో సైనిక చర్యలు చేపడతామని, భయపెట్టే మాటలు కూడా వివేచనా రహితమైనవి. అంతర్జాతీయ సంబంధాలు మరియు ద్వైపాక్షిక సహకారం లేని ఏకపక్ష చర్యలు. ఈ రోజుల్లో ప్రపంచ శాంతి, స్థిరత్వానికి ట్రంప్ లాంటి పిచ్చోడి చేతిలో రాయిలా ముప్పుగా మారింది. చివరకు, ఈ నిషేధం అమెరికా చరిత్రలోని అత్యంత ప్రాథమిక విలువలకు విరుద్ధంగా ఉంది - స్వేచ్ఛ, సమానత్వం మరియు అవకాశాల భూమి అనే భావన. వలసలే ఈ దేశాన్ని నిర్మించాయి. వలసలే ఈ దేశ భవిష్యత్తును రూపొందిస్తాయి. భయం విభజనపై ఆధారపడిన విధానాలు దీర్ఘకాలికంగా అమెరికా దేశానికి హాని చేస్తాయి. ఈ నిర్ణయం యొక్క తుది ప్రభావం న్యాయపరమైన సవాళ్లు, రాజకీయ ఒత్తిళ్లు మరియు ప్రపంచవ్యాప్త ప్రతిస్పందనలపై ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ, ఒక విషయం స్పష్టంగా ఉంది: అమెరికా తన భవిష్యత్తు గురించి తీసుకునే నిర్ణయాలు దాని ప్రాథమిక విలువలకు అనుగుణంగా ఉండాలి. అంతే కానీ,ట్రంప్ లాంటి అధ్యక్షుడి యొక్క నిలకడలేని తాత్కాలిక రాజకీయ నాయకుని లాభాల కోసం కాదు. ప్రజాస్వామ్యం యొక్క ఈ మహా ప్రయోగంలో, భయం కంటే ఆశ, విభజన కంటే ఐక్యత, బహిష్కరణ కంటే సమైక్యతే విజయాన్ని సాధిస్తుంది. డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

## చేవెళ్లలో దొంగల హల్చల్

## చేవెళ్లలో వాహనాల నుంచి పెట్రోల్ దొంగతనం

రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం

పలు కాలనీలో దొంగతనలకు ప్రయత్నం.




**అక్షర విజేత,చేవెళ్ళ :** రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం శుక్రవారం అర్ధరాత్రి చేవెళ్ల అంగడి బజార్ కాలనీలో చోటుచేసుకుంది. పలనిలలో గత కొన్నిరోజులగా ప్రజలను భయభ్రాంతులకు గురించేస్తున్నారు శనివారం అంగడి బజారు కాలనీ పోస్ట్ ఆఫీస్ ముందు నిలిపివున్న మోటార్‌సైకిళ్లలోని పెట్రోల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఇదే సమయంలో సమీపంలోని ఇతర కాలనీల్లో కూడా ఇలాంటి సంఘటనలు నమోదు కావడంతో నివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో సీసీ కెమెరాలలో ఒక వ్యక్తి కనిపించినప్పటికీ, అతడు ముఖానికి మాస్క్ ధరించి ఉండటంతో గుర్తుపట్టలేకపోయినట్లు స్థానికులు తెలిపారు. అర్ధరాత్రి ఒకటిన్నర నుంచి రెండు గంటల మధ్యలో తిరుగాడుతున్న అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, ఈ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు మరింత చొరవ తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. భద్రత బలోపేతం కోసం రాత్రిపూట గస్తీ పెంచాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## దీక్షా దివాస్ సందర్బంగా

## చేవెళ్లలో రోగులకు పండ్ల పంపిణీ



**అక్షరవిజేత,చేవెళ్ల :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమైన దీక్షా దివాస్ ను పురస్కరించుకుని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గ మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు హాజరయ్యారు.జెండా ఆవిష్కరణ అనంతరం, నాయకులు మరియు కార్యకర్తలు ప్రభుత్వ హాస్పిటల్‌కు చేరుకుని, రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ ?నవంబర్ 29 అనేది తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రక దినం. ?సాక్షాత్తు ఉద్యమ సారథి, మన నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ వచ్చుడో.కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న రోజు. ?ఈ దీక్ష, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపుగా నిలిచింది అని గుర్తు చేశారు. మాజీ ఇన్చార్జి దేశమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని దీక్షకి పూనుకున్న రోజు ఆ దీక్ష ఫలితమే.ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం. ఆ దీక్ష ఫలితమే. కేంద్రం మెడలు వంచి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చేలా చేసింది. దీక్షా దివస్ అనేది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన రోజు.బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ సాధన కోసం పుట్టి, సాధించుకున్న తర్వాత తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపింది కేసీఆర్. ఇప్పుడు మనం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, కేసీఆర్ ఆశయాలను, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుండెల్లో నింపుకొని పనిచేయాలి. మన మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు,రామ గౌడ్,చాకలి కృష్ణ,అబ్దుల్ ఘని, ఊరడి రాం ప్రసాద్,రాఘవేందర్ రెడ్డి, బ్యాగరి సుదర్శన్,ఉపేందర్ రెడ్డి,మజార్, రవికుమార్,మహేందర్ యాదవ్, మహేందర్ ,సుదర్శన్ రెడ్డి,కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో

## కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి.. ఎమ్మెల్యే రేవూరి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి చేరుతున్నారు.



**అక్షర విజేత: హన్మకొండ/సంగెం :** శనివారం సంగెం మండలం పల్లారి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ %ు% బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్,బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పోడేటి రాజు, జన్ను సురేష్, జక్కుల హరీష్, మధు,శంకర్,ప్రవీణ్ ప్రశాంత్ ,తరుణ్ ,సతీష్ ,రాజు ,మురళి, శ్రీకాంత్ తదితరులు చేరారు.

## ముద్దయిపేట్ కాంగ్రెస్

## అభ్యర్థిగా శ్రీ రుద్రమణి రాజప్ప నామినేషన్



**అక్షర విజేత, తాండూరు :** గ్రామపంచాయతీ ఎలక్షన్ సందర్భంగా ముద్దయిపేట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గ్రామ పెద్దలు శ్రీ రుద్రమణి రాజప్ప నామినేషన్ వేయడమైనది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ దేవగారి రాములు మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ నాయకులు విట్టలయ్య ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు దేవగారి రమేష్ కుమార్ వాసిదు ఖాన్ ఆర్ యు హుస్సేన్ బసవరాజ్ అవసరరాజు గౌని రాజు అఫ్జల్ రవి నర్సింలు మరియు గ్రామ కాబోయే వార్డు మెంబర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడారు గ్రామ ప్రజలందరూ మంచిగా ఆలోచించి సేవ చేసే నాయకులు అనుభవం ఉన్న నాయకుడు కాబట్టి మన ప్రభుత్వం ఉంది కాబట్టి అందరూ ఆలోచించి మన గ్రామ అభివృద్ధి నీ దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని కాంగ్రెస్కు వేసి మన సర్పంచ్ అభ్యర్థిఅయిన శ్రీమతి శ్రీ రుద్రమణి మంచి మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను మీ దేవగారి రాములు మాజీ ఎంపిటిసి ముద్దయిపేట్

# డిసెంబర్ 1 న నూతన జిల్లా కాంగ్రెస్ కమిట

# అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం, ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం:-** డిసెంబర్ 1 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కి నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించిన విషయము అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండలం లక్ష్మీపురానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించగా ది 01- 12- 2025 న మధ్యాహ్నం 03.00 గంటలకు డిసెంబర్ ఒకటో తారీఖున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులురామసహాయం రఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మట్టా రాగమయి , మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొనెదరు. వీరితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ,రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు పాల్గొనెదరు. జిల్లా కాంగ్రెస్ నాయకులు , జిల్లా లోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటి చైర్మన్ లు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో

# ఘనంగా నవంబర్ 29 కేసీఆర్ "దీక్ష -దివాస్" వేడుకలు









**అక్షర విజేత ఖమ్మం:-** ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దీక్ష దివాస్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, లింగాల కమల్ రాజు . తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29వ తేదీ కెసిఆర్ పూనుకున్న దీక్ష దివాస్ కార్యక్రమంతో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్న మహత్తరమైన రోజుగా వర్ణించిన నేతలు.కెసిఆర్ దీక్షను నీరుగార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను గుర్తుచేసిన తెలంగాణ ఉద్యమకారులు.కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో చావు నోట్ల వరకు వెళ్లి పోరాడిన కేసీఆర్ నవంబర్ 29 దీక్ష దివాస్ సంబంధించిన చిత్రాలను పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదట తెలంగాణ ఉద్యమకారుల స్థూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలభిషేకం నిర్వహించి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య నేతలు మాట్లాడుతూ నాటి కెసిఆర్ ఉద్యమ చరిత్రను నవంబర్ 29 దీక్షా దివస్ చేపట్టిన విధానాలను నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై బిఆర్ఎస్ పార్టీపై చేసిన కుట్రలను పార్టీ నేతలు తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది

అధికార పార్టీకి గట్టి షాక్

మాజీ,ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో

బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం పెద్దముల్ మండలంలోని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి సీనియర్ నాయకులు భారీగా చేరికలు ఈ సందర్భంగా మాజీ,ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిమాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైనా శనివారం నాడు తాండూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దేముల్ మండలం అడ్కిచర్ల, తట్టెపల్లి, పెద్దేముల్, ఇందూర్, కందేనెల్లి, మంచనపల్లి, యాలాల్ మండలం అగ్గనూర్, దేవనూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కోహర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దీక్షా దివస్ ర్యాలీతో ఉత్సాహం

## నింపిన ముద్దం నరసింహ యాదవ్









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** 119వ డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం "దీక్షా దివస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి ఓల్డ్ బోయిన్పల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్యతో పాటు పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కార్యాలయం గండి మైసమ్మ వైపు 100 మందితో ర్యాలీగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ బయలుదేరారు. ఈ కార్యక్రమం సందర్భంగా కార్యకర్తలు "జై తెలంగాణ %-% జై కేసీఆర్" నినాదాలతో మార్మోగించారు.

## వార్డు-2 నాయకుల నేతృత్వంలో

## భవన్‌కు దీక్షా దివస్ ర్యాలీ






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్షా దివస్ సందర్భంగా వార్డు%-%2 బిఆర్ఎస్ నాయకులు శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ర్యాలీకి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ పాల్గొని, నేతలతో కలిసి కేసీఆర్ సేవలను స్మరించారు. కేసీఆర్ వినూత్న నాయకత్వాన్ని గుర్తుచేసుకుంటూ నాయకులు భవన్ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవల్లపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ జిఎస్ ధనరాజ్, నాయకులు శామ్‌రెడ్డి, దేవరాజ్, రాజేష్, మహేష్, నరసింహ, కుమార్ గౌడ్, ప్రవీణ్, గణేష్, నాగేశ్, యాదగిరి, కిట్టు, అలాగే ఎండి ఫస్సీ భాయ్, వాహబ్ భాయ్, అబ్దుల్ ఫర్దీన్, శ్రీనివాస్, చంద్రకాంత్, భావూ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

రూ.కోటి 80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంలో

కాలనీవాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.స్వరూప్ నగర్ సీసీ రోడ్ల మరామ్మతులకు రూ.కోటి 80 లక్షలనిధులు మంజూరు చేయించి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.కార్యక్రమంలో స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ఆనంద్ ప్రభు ,జ్ఞానేశ్వర్ ,హనుమంత్ పూజారి ,పిసటి అంజి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి,సంతోష్, అమర్, వెంకటేశ్వర్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ముగిసిన స్థానిక ఎన్నికల నామినేషన్లు







**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలములోని గణపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ వార్డు మెంబర్ల కోసం పోటీ చేసే అభ్యర్థులు, వార్డు గణపురం గ్రామపంచాయతీలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. నామినేషన్ వేసేందుకు గణపురం మండలం కేంద్రంలోని వార్డు నెంబర్లు సర్పంచులు ఒక్కసారిగా నామినేషన్ వేయడానికి రావడంతో టోకెన్ల ద్వారా నామినేషన్ పత్రాలను అధికారులు తీసుకోవడం జరిగింది. స్థానిక ఎన్నికల్లో నామినేషన్ వేసే అభ్యర్థులు గ్రామపంచాయతీలో వారికి సంబంధించిన నో డ్యూ సర్టిఫికెట్ కోసం డబ్బులు చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. స్థానిక ఎలక్షన్లో పోటీ చేసే ఆయా పార్టీల సర్పంచ్ అభ్యర్థులు ఐదుగురు పోటీకి నామినేషన్ వేయడం జరిగిందని ఎలక్షన్ అధికారులు తెలిపారు.

# బషీరాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా యెస్, వెంకటేష్ మహరాజ్ నామినేషన్





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలంలోని బషీరాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం మహారాజులు కుటుంబనికి చెందిన యెస్ వెంకటేష్ మహరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కేంద్రములో 14 వార్డ్ సభ్యులుగా అభ్యర్థులు, 14 వార్డులోని మహరాజ్ కుటుంబన్ని ఆదరించే ప్రజలు అభిమానులు గ్రామ పెద్దలు, యువకులు, అందరూ అభినందనలు తెలియజేస్తూ పాల్గొని మద్దతు పలికారు.

# ఉన్నత చదువుల కోసం కేటిపిపి ఇంజనీర్స్ ఆర్థిక చేయూత



**అక్షర విజేత, గణపురం :** కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో కాంట్రాక్ట్ లేబర్ గా పని చేస్తున్న నాంపల్లి వేణు కుమార్తె నాంపల్లి రాజశ్రీ బీటెక్ 3వ సంవత్సరం సివిల్ కోదాడ ఇంజనీరింగ్ కాలేజీ లో చదువుతుండగా కే టిపిపి లో పనిచేస్తున్న ఇంజనీర్స్ ఆర్థిక చేయూతనందించారు. అన్యువల్ ఫీజ్ కోసం రూ. 55, వేలను కే టి ఫిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాశ్ చేతుల మీదుగా వారికి అందజేశారు.

# వనపర్తి జిల్లాలోని ఓ గ్రామం కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా ఏకగ్రీవం

గోపాల్పేట్ మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామం సర్పంచిగా ఏకగ్రీవం



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లిటీ :** వనపర్తి జిల్లా లోని ఓ గ్రామం ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకోవడం జిల్లాలోని హాట్ టాపిక్ గా మారింది. పూర్తి వివరాలు తెలిపితే వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడినందున గ్రామ పెద్దలు ఆ గ్రామానికి ఏకగ్రీవంగా సర్పంచ్ని ఎన్నుకోవడం జరిగింది. సర్పంచిగా గురగాళ్ల బంగారయ్య, ఉప సర్పంచ్ గా మండ్ల కృష్ణమ్మ, మొదటివాడు నెంబర్ గా గుంటి లక్ష్మయ్య, రెండవ వార్డ్ మెంబర్గా అయోధ్య రాములు, మూడవ వార్డ్ మెంబర్ గా గౌరీ వెంకటయ్య, గ్రామ పెద్దలు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ ను సందర్శించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు

మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మున్సిపాలిటీ లో అమలవుతున్న ప్లాస్టిక్ రీసైకిల్ యూనిట్ మరియు వర్మి కంపోస్టు తయారీ కేంద్రాన్ని నల్గొండ ఎం జి కాలేజ్ విద్యార్థులు శనివారం జమున నగర్,బాలేంల ను సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి విద్యార్థులకు పట్టణంలో చెత్త సేకరణ పై, ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన టైల్స్, బ్రీక్స్, ఆకు ప్రెషర్ బోర్డులు మరియు వర్మి కంపోస్టు తయారీ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,ప్రొఫెసర్ నవీన్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

అభ్యర్థి వెంట ఇద్దరు బలపరిచే వ్యక్తులు మాత్రమే రావాలి

తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ రాజు, ఎంపీడీవో మూడు రాజు




**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ చల్ల రాజు, ఎంపీడీవో మూడు రాజు లు సూచించారు. నామినేషన్ దాఖలు పై వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.నామినేషన్తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని ,ఎవరైనా అభ్యర్థి నామినేషన్తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదని తెలిపారు. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్ను ఖాళీగా ఉంచకూడదన్నారు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే,సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు.పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు.సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజ్ పలు గ్రామాల్లోకి నిలిచిన నీటి సరఫరా



**అక్షర విజేత ,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మిషన్ భగీరథ పథకం కింద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్ల నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మోత్కూరు మండలంలో భారీ లీకేజీ చోటు చేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం దాచారం స్టేజి సమీపంలో అడ్డగూడూరుకు వెళ్లే ప్రధాన పైప్‌లైన్ ఒక్కసారిగా పగిలిపోయింది. పైప్‌లైన్ పగిలిపోవడంతో వేల లీటర్ల శుద్ధి చేసిన తాగునీరు రోడ్డుమీద వృథాగా పోయింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గంటల తరబడి నీరు రోడ్డుపై ప్రవహించి,రోడ్ గుంతలను నింపేసింది. ప్రజల ఇళ్లకు చేరాల్సిన నీరు కాస్తా రోడ్డు గుంతలకు చేరిందంటూ స్థానికులు మండిపడుతున్నారు.ఈ విషయం తెలియగానే అధికారులు హడావుడిగా వచ్చి,పంపు చేసే మోటార్లను నిలిపివేశారు. కానీ, మరమ్మతు చేపట్టలేకపోయారు. లీకేజీని మరుసటి రోజు సరిచేస్తామని చెప్పి ఏరియా సూపర్వైజర్ సంజీవరెడ్డి తెలిపారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు అడ్డగూడూరు, మోత్కూరు మండలాల్లోని కొన్ని గ్రామాలు తాగునీటి కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి తలెత్తింది.తక్షణమే పైప్‌లైన్‌ను పునరుద్ధరించాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**అక్షర విజేత, తాండూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం తాండూర్ మండలం మల్కపూర్ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జనార్ధన్ రెడ్డి, సంగెంకలాన్ గ్రామం నుండి భాగ్యలక్ష్మి, కోత్లాపూర్ గ్రామం నుండి పట్లోళ్ళ లత నామినేషన్ కార్యక్రమంలో తాండూరు బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని నామినేషన్ వేయించారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మట్లాడుతూ...**

కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు ప్రచార అస్త్రాలు అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారనీ, నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మెజార్టీ స్థనలు ఏకగ్రీవం అయ్యినట్టుగా ఏకగ్రీవం అయినా గ్రామ పంచాయతీల అభివృద్ధికై రూ.10-20 లక్షలు ఇస్తామని అన్నారు. మెజార్టీ గ్రామాలలో ప్రతి పక్షాలకు అభ్యర్థుల లేక పోటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్యనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, డా. సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు రవి శిందే, రఘునాథ్ రెడ్డి, నాయకులు మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దయిపేట్ కాంగ్రెస్ అభ్యర్థిగా రుద్రమణి రాజప్ప నామినేషన్



**అక్షర విజేత, తాండూరు :** గ్రామపంచాయతీ ఎలక్షన్ సందర్భంగా ముద్దయిపేట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గ్రామ పెద్దలు శ్రీ రుద్రమణి రాజప్ప నామినేషన్ వేయడమైనది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీ దేవగారి రాములు మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ నాయకులు విట్టలయ్య ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు దేవగారి రమేష్ కుమార్ వాసిదు ఖాన్ ఆర్ యు హుస్సేన్ బసవరాజ్ అవసరరాజు గౌని రాజు అఫ్జల్ రవి నర్సింలు మరియు గ్రామ కాబోయే వార్డు మెంబర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడారు గ్రామ ప్రజలందరూ మంచిగా ఆలోచించి సేవ చేసే నాయకులు అనుభవం ఉన్న నాయకుడు కాబట్టి మన ప్రభుత్వం ఉంది కాబట్టి అందరూ ఆలోచించి మన గ్రామ అభివృద్ధి నీ దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని కాంగ్రెస్కు వేసి మన సర్పంచ్ అభ్యర్థిఅయిన శ్రీమతి శ్రీ రుద్రమణి మంచి మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను మీ దేవగారి రాములు మాజీ ఎంపిటిసి ముద్దయిపేట్

# అయ్యప్ప మహాపడిపూజ, సుదర్శన యాగంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లల్లో ,పర్యటన అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ కు చెందిన కందికంటి మురళీ మోహన్ గౌడ్, గురుస్వామి 18వ పడిపూజను తోట యట్టారెడ్డి గార్డెన్ లో నిర్వహించారు. ఈ మహాపడి పూజకు ముఖ్య అతిథిగా హాజరై... హరిహరసుడి ఆశీస్సులు తీసుకున్నారు, మీర్పేట్ కార్పొరేషన్ టికేర్, విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ నవగుండాత్మక, నవచండీ పూర్వక, సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగంలో కె ఎల్ ఆర్ , పాల్గొన్నారు. రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని... డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ కు ఎలాంటి ఆటంకాలు లేకుండా అంతర్జాతీయ పెట్టుబడులు రావాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా టికేర్ విద్యాసంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి. కే ఎల్ ఆర్ , ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిచ్చెన్నగారితోపాటు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా కమలాపూర్ సర్పంచ్ అభ్యర్థి అడ్వకెట్ వెంగళ విజయ్





**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అడ్వకేట్ వెంగళ విజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడిగా యువకుడిగా ప్రజాసేవలో నిత్యం ఉంటున్నటువంటి తనకి ఈ స్థానిక ఎలక్షన్లలో సర్పంచ్ గా తనకి అవకాశం ఇవ్వాలని ఆయన కమలాపూర్ గ్రామ ప్రజలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అలాగే ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను లబ్ధిదారులందరికీ అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు. తాను అడ్వకేట్ వృత్తిలో ఉండి చాలామంది ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేశానని తనకి సర్పంచ్ గా అవకాశం ఇస్తే కమలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబు ఆశీస్సులతో తాను పనిచేస్తానని, గతంలో వార్డు మెంబర్ గా కమలాపూర్ ప్రజలకు సేవలు అందించాలని ఆ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి అన్ని పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా చేస్తానని కావున తనికి కమలాపూర్ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి కమలాపూర్ గ్రామ ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామ ప్రజలని ఆయన కోరారు. నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు డా,, మౌటం కుమారస్వామి, మాట్ల రమేష్, బాలసాని రమేష్,పుల్ల శ్రీనివాస్, ఆడెపు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కమలాపూర్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



మహారాష్ట్రలోని భారీ వర్షాల వల్ల ఉల్లిపాయలు, టమాటాల పంటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల సరఫరా తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. జూన్ నెలలోనే టమాటా ధరలు రూ. 24 నుండి రూ. 30 కి పెరిగాయి. రాబోయే రెండు వారాల్లో రెట్టింపు కావచ్చునని అంచనా. ప్రస్తుతం కాస్త చౌకగా లభిస్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్ లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుందని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరోవైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి. రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ.35కి పెరిగింది.

## మీరు ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారా? ఈ 10 తప్పులు అస్సలు చేయకండి!




ఈ సంవత్సరం ఆదాయపు పన్ను శాఖ ఐటీఆర్ ఫారమ్‌లో అనేక మార్పులు చేసింది. వివిధ రకాల ఐటీఆర్ ఫారమ్‌లు ఉన్నాయి. వాటి నుండి మీరు మీ ఫారమ్‌ను ఎంచుకోవాలి. వ్యాపారవేత్తలకు ప్రత్యేక ఫారమ్ ఉంది. ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు సరైన ఫారమ్‌ను పూరించడం ముఖ్యం.. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. ఈసారి ఐటీఆర్ ఫారమ్‌లో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. దీని కారణంగా ఐటీఆర్ ఫైలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. అందుకే ప్రభుత్వం ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీని జూలై 31 నుండి సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది (ఐటీఆర్ ఫైలింగ్ చివరి తేదీ). మీరు ఐటీఆర్ కూడా దాఖలు చేస్తుంటే లేదా అలా చేయాలని ప్లాన్ చేస్తుంటే, మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఐటీఆర్ ఫైలింగ్‌లో ప్రజలు తరచుగా ఈ 10 తప్పులు చేస్తారు. దీని కారణంగా వారికి రీఫండ్ పొందడానికి బదులుగా నోటీసు వస్తుంది.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

### 1. తప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని నింపడం

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు మీరు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్‌తో సహా అన్ని వ్యక్తిగత వివరాలను జాగ్రత్తగా పూరించాలి. వీటిలో ఏదైనా తప్పు ఉంటే, ఐటీఆర్‌ను కూడా తిరస్కరించవచ్చు.

### 2. తప్పు బ్యాంక్ ఖాతా వివరాలు

మీరు రీఫండ్ క్లెయిమ్ చేయకపోయినా, మీ బ్యాంక్ ఖాతా సరైన వివరాలను అందించాలి. ఈ-ఫైలింగ్ చేస్తున్నప్పుడు మీరు మీ బ్యాంక్ పేరు, ఖాతా నంబర్, కోడ్ సరైన వివరాలను ధృవీకరించి పూరించాలి.

### 3. అన్ని బ్యాంకు ఖాతాల వివరాలను ఇవ్వకపోవడం

ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వని వారు చాలా మంది ఉన్నారు. ఇది చట్టవిరుద్ధమని చెబుతున్నారు నిపుణులు. పన్ను చెల్లింపుదారులు తమ అన్ని బ్యాంకు ఖాతాల గురించి సమాచారం ఇవ్వడం అవసరమని ఆదాయపు పన్ను శాఖ స్పష్టంగా పేర్కొంది.

### 4. డేటాలో లోపం

మీ 26% ఫారమ్‌లో ఇవ్వబడిన మీ ఆదాయంపై %ఖు% గణాంకాలను మీ %×ు=% ఫారమ్‌లో పూరించాలి. తరచుగా ప్రజలు దీనిపై శ్రద్ధ చూపరు. దీని కారణంగా వారు తరువాత సమస్యలను ఎదుర్కొంటారు.

### 5. తక్కువ ఆదాయాన్ని ప్రకటించడం

తక్కువ ఆదాయపు పన్ను చెల్లించడానికి ఉత్తమ మార్గం తక్కువ ఆదాయాన్ని ప్రకటించడమే అని చాలా మంది అనుకుంటారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది తమ పూర్తి ఆదాయాన్ని చూపించరు. అలాగే దానిపై డబ్బు ఆదా చేయరు. ఉదాహరణకు, చాలా సార్లు ప్రజలు వడ్డీ లేదా మూలధన లాభాల నుండి సంపాదించిన ఆదాయాన్ని దాచడానికి ప్రయత్నిస్తారు. ఇది పన్ను ఎగవేత. ఇది చట్టవిరుద్ధం కాబట్టి అలాంటి తప్పు అస్సలు చేయకండి.

### 6. తప్పు ఫారమ్ నింపడం

ఈ సంవత్సరం ఆదాయపు పన్ను శాఖ ఐటీఆర్ ఫారమ్‌లో అనేక మార్పులు చేసింది. వివిధ రకాల ఐటీఆర్ ఫారమ్‌లు ఉన్నాయి. వాటి నుండి మీరు మీ ఫారమ్‌ను ఎంచుకోవాలి. వ్యాపారవేత్తలకు ప్రత్యేక ఫారమ్ ఉంది. ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు సరైన ఫారమ్‌ను పూరించడం ముఖ్యం.

### 7. ఫారమ్‌ను సరిగ్గా చదవకపోవడం

ప్రభుత్వం ఐటీఆర్ ఫారమ్‌లో చాలాసార్లు మార్పులు చేస్తుంది. ఈ సంవత్సరం కూడా చాలా మార్పులు చేశారు. ఇప్పుడు మీకు వాటి గురించి తెలియకపోతే, ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు మీరు ఖచ్చితంగా కొంత తప్పు చేస్తారు. అటువంటి పరిస్థితిలో ఫారమ్‌ను సరిగ్గా చదవకపోవడం లేదా దాని గురించి పూర్తి సమాచారం లేకపోవడం కూడా పొరపాటు.

### 8. ఆదాయ గణనలో తప్పు

మీ ఆదాయాన్ని సరిగ్గా లెక్కించడానికి, మీరు ఇ-ఫైలింగ్ సమయంలో ఫారమ్‌లోని అన్ని నిలువు వరుసలను జాగ్రత్తగా పూరించాలి. లేకపోతే మీ ఆదాయ గణన తప్పు కావచ్చు. మీ పన్ను తక్కువ లేదా ఎక్కువ కావచ్చు.

### 9. చివరి తేదీ కోసం వేచి ఉండటం

చాలా మంది డిసెంబర్ 31 వరకు ఆదాయపు పన్ను రిటర్న్ (%×ు=%) దాఖలు చేయడానికి వేచి ఉంటారు. ఇది రెండు రకాల నష్టాలకు కారణమవుతుందని గుర్తుంచుకోండి. మొదటిది మీరు చివరి క్షణంలో ఏదైనా తప్పు చేస్తే, దానిని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. మరోవైపు మీ వాపసు రావాలంటే అది ఆలస్యం అవుతుంది. ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ మీ వాపసుపై 0.5 శాతం సాధారణ వడ్డీని మాత్రమే ఇస్తుంది. ఇది %ఖీణ% రేటు కంటే కూడా తక్కువ. మీకు త్వరలో వాపసు లభిస్తే, మీరు ఆ డబ్బును ఎక్కడైన పెట్టుబడి పెట్టవచ్చు.

### 10. రిటర్న్‌ను ఈ-ధృవీకరించడంలో ఆలస్యం

రిటర్న్ దాఖలు చేసిన తర్వాత దాని ఇ-వెరిఫికేషన్ చాలా ముఖ్యం. మీ రిటర్న్ ధృవీకరించబడే వరకు రిటర్న్ ప్రక్రియ అసంపూర్ణంగా ఉంటుంది. మీరు ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేసిన వెంటనే ఇ-వెరిఫై చేయాలి.

## చిన్న చేపలను కాదు తిమింగలాలను పట్టుకోండి:

# మంత్రి నిర్మలాసీతారామన్



తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు. దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్న నిర్మలా సీతారామన్.., స్మగ్లింగ్ సిండికేట్‌ల సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తక్కువ స్థాయి స్మగ్లింగ్ కార్యకర్తలను పట్టుకోవడంతో సంతృప్తి చెందడానికి బదులుగా, నేరానికి మూలకారణాన్ని కనుగొని కేసును ముగింపునకు తీసుకురావాలని నిర్మలా సీతారామన్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు చెప్పారు. ఇక్కడ, అక్కడ కేసులను గుర్తించడం మాత్రమే కాదు, మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించడమే లక్ష్యం కావాలి. నేను ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మీరు చిన్న చేపలను పట్టుకోవడంలో అర్థం లేదు. మన ఫిషింగ్ లైన్ పట్టలేని పెద్ద తిమింగలాలు ఉన్నాయి" అని డిఆర్ఐ కొత్త ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అన్నారు. మనం మొత్తం స్మగ్లింగ్ గొలుసును ఒక విలువ గొలుసులాగా ట్రాక్ చేసి చర్య తీసుకోవాలి. ఇది అంత సులభం కాదు, కానీ మనం అంత లోతుగా వెళ్లాలి. కొన్ని స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించి ఆపడంలో మేము చాలా తెలివిగా వ్యవహరించాము. కానీ ఆ కేసులను సరిగ్గా అనుసరించడానికి మేము ఇబ్బంది పడుతున్నాము."

**ఐపీఎల్ సీజన్‌లో అంబానీ జియో హాట్‌స్టార్ ద్వారా ఎంత సంపాదించారు?**

మళ్లీ లక్షకు చేరువలో బంగారం ధర.. భారీగా పెరుగుతున్న పసిడి

లీక్ స్కామ్ గురించి మీకు తెలుసా? ఇవి తప్పకుండా తెలుసుకోండి

కస్టమర్లకు గుడ్‌న్యూస్..ఇక మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు రద్దు!

తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి" అని సూచించారు.

**మనం చట్టాన్ని గౌరవించాలి, పాటించాలి..**

"స్మగ్లింగ్ బయటపడినప్పుడు దాన్ని ఆపడం, దానిపై తగిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇది భయంతో చట్టాన్ని పాటించడం కంటే చట్టాన్ని గౌరవించి దానిని అనుసరించడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది" అని నిర్మలా సీతారామన్ %ఐ=×% అధికారులతో అన్నారు. ఒక చిన్న కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు పెద్ద కేసుగా దృష్టిలో ఉంచుకోండి. ఒక సంస్థ, ఒక వ్యక్తి, వారి ప్రవర్తన విధానాల గురించి అందుబాటులో ఉన్న అన్ని సమాచారాన్ని ఉపయోగించి దర్యాప్తు చేయండని అన్నారు.

# ఆదిమ జాతుల అస్తిత్వ పెనుకేక




కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య... కెన్యాలో బ్రిటిష్ వలస పాలనకు, వలస పాలన అనంతరం పాలించిన స్వదేశీ పాలకుల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, చింతనాపరుడు, సామాజిక శాస్త్రవేత్త, విప్లవ రచయిత గూగీ వా థియాంగో మే 28న అమెరికా లోని జార్జియాలో కన్ను మూసాడు. ఐరోపా కేంద్రీకృత చర్చల ఆధిపత్య ధోరణులను తమ రచనలతో, మేధా సంపత్తితో తుత్తునియలు చేసిన వారిలో ఎడ్వర్డ్ సయీద్, గూగీ వా థియాంగో ముందు వరసలో ఉంటారు. సయీద్ 1935లో పాలస్తీనాలో, గూగీ 1938లో కెన్యాలో పుట్టారు. విషాదం ఏమిటంటే, ఇద్దరూ పుట్టిన నేల మీద రక్షణ లేక, దశాబ్దాలపాటు ప్రవాసులు గానే బతికారు. 'ఓరియంటలిజం' రచనతో ఎడ్వర్డ్ సయీద్‌బీ 'డీకాలనైజింగ్ ద మైండ్', 'మూవింగ్ ద సెంటర్' రచనలతో గూగీ తమవైన మేధా తాత్విక మార్గాల్ని రహదారులుగా వేసారు. ఈ ఇద్దరి ప్రస్తావనా లేకుండా ఆధునిక సామాజిక శాస్త్రాలు అసంపూర్ణం. మూల వాసుల మౌఖిక గాథలను పారవశ్యంతో ప్రపంచ యవనిక మీద నిలబెట్టిన సాహసి గూగీ. తండ్రి థియాంగో 'గికుయు' తెగకు చెందిన ఒక విస్తాపితుడు, ఇద్దరు అన్నలు 1950ల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మౌ మౌ సాయుధ పోరాటంలో అమరులు. గూగీ బాల్యం ఈ సాయుధ పోరాటం నేపథ్యంగా గడిస్తే, యవ్వనం స్వీయపాలన వచ్చాక కొనసాగిన నియంతల పాలన నేపథ్యంగా గడిచింది. ఆంగ్ల సాహిత్యం చదువుకుని నైరోబి విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టాడు. అధ్యాపకుడిగా ఉన్న కాలంలోనే ఆయనపై రాజ్యం కన్నెర్ర చేసింది. దీనికి కారణం వలస పాలన అనంతరం కెన్యా పాలకుల దాష్టీకాలపై ఆయన చేసిన రచనలు. మొదట 'జేమ్స్ గూగీ' పేరుతో ఇంగ్లీషులో రచనలు చేసిన గూగీ తదనంతరం కాలంలో వలసవాద చిహ్నమైన 'జేమ్స్'ను తన పేరు నుండి తొలగించుకున్నాడు. ఇంగ్లీషును వదిలి మాతృభాషలైన 'గికుయు', 'స్వాహిలి' భాషలలో రాయటం మొదలుపెట్టాడు. ఈ నిర్ణయం తోనే ఆయన సాహిత్య రాజకీయ కార్యాచరణ మొదలైంది. ఆ క్రమంలో స్థానిక భాషలకు మౌఖిక సాహిత్యం ఎంత ముఖ్యమో బలంగా వాదించాడు. ఒక దశలో ఇంగ్లీష్ డిపార్టుమెంటులను రద్దు చేయాలి అనేదాకా పోయాడు. పంతొమ్మిది వందల యాభైలలో సాయుధ రాజకీయాల తర్వాత, కెన్యా వలస పాలన నుంచి విముక్తం అయ్యాక, డెబ్బయ్యవ దశకంలో తన సహచర నాయకులు పాలకులుగా మారడం మూలంగా, గూగీ బలవంతపు ప్రవాసిగా మారాల్సి వచ్చింది. మాతృదేశాన్ని వదిలిన తర్వాత దశాబ్దాలపాటు ప్రవాసి గానే బతికాడు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో తులనాత్మక సాహిత్యం %-% అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశాడు. పూర్వీకులు వారసత్వంగా కాపాడుకున్న అపారమైన జానపథ కథలు, ఇతిహాసాలతోపాటు, కెన్యా సాయుధ పోరాటం భూమికగా పనిచేసిన గెరిల్లా వీరుల సాహస గాథలే గూగీ రచనల సారం. కెన్యా దేశంపై వలస పాలన తెచ్చిమోపిన ఆంగ్ల విద్య ఎలా స్థానిక భాషలను, సంస్కృతులను ధ్వంసం చేసిందో ఆయన ప్రతి రచన లోనూ చూడగలం. వలసవాద అణచివేతను ఆయనతోపాటు ఆయన సృష్టించిన పాత్రలూ ఎదుర్కోవటం ఒక విశేషం. 'మాటిగిరి' అనే నవలలో మాటిగిరి పాత్ర మీద పోలీసులు లుక్ అవుట్ నోటీసు కూడా ఇచ్చారు! ఆయన రచనల్లోని పాత్రలు కూడా పాలకులను వణికించాయంటే వాటి బలాన్ని, ప్రాసంగికతను అర్థం చేసుకోవచ్చు. 'వీప్ నాట్, చైల్డ్', 'ద రివర్ బిట్వీన్', 'అ గ్రైన్ ఆఫ్ వీట్', 'పెటల్స్ ఆఫ్ ద బ్లడ్', 'డెవిల్ ఆన్ ద క్రాస్', 'మాటిగిరి', 'విజార్డ్ ఆఫ్ క్రౌ' వంటి నవలలతో బాటు కథలు, నాటకాలు, 'డి కాలనైజింగ్ ద మైండ్', 'పెన్ పాయింట్స్ అండ్ గన్ పాయింట్స్', 'బారెల్ ఆఫ్ పెన్', 'మూవింగ్ ద సెంటర్' వంటి నాన్ ఫిక్షన్, జైలు డైరీ, యుద్ధకాలం నాటి జ్ఞాపకాలు... మొదలైనవి గూగీ ప్రసిద్ధ రచనలు. "చరిత్రలో భాష సంస్కృతులనేవి ప్రజల సామూహిక జ్ఞాపకాల నిధి" అంటాడు గూగీ. పూర్వీకులు వారసత్వ సంపదగా కాపాడుకుంటూ వచ్చిన ఆ నిధిని పాశ్చాత్య వలసవాదం, భాషా సామ్రాజ్యవాదం కబళిస్తున్నాయి అంటూ, ఆంగ్ల భాషా సాహిత్యాల స్థానే అంతరించిపోతున్న స్థానిక మూలవాసుల భాషలను అధ్యయనం చేయాలి అని బలంగా వాదించాడు. వలస వాదం తెచ్చిన క్రైస్తవ మతం, పాశ్చాత్య విద్య స్థానిక తెగల మధ్య ఎలాంటి అంతర్గత విభేదాలను, సాంస్కృతిక వైరుధ్యాలను పెంచి పోషిస్తున్నాయో, ఆ రెండు సమాజాల మధ్య పారుతున్న నది సజీవమైన జీవన విధానాన్ని ఎలా కాపాడుకుంటూ వస్తున్నదో 'ద రివర్ బిట్వీన్' నవలలో చూడగలం. ఇది కెన్యా దేశ కథ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జాతులు, వారి బాషా సంస్కృతుల వలపోత. ఈ ప్రపంచంలో నల్లవాడిని తెల్లవాడు, స్త్రీని పురుషుడు, కూలీని రైతు క్రమానుగతంగా దోపిడీ చేస్తున్నారుబీ వీరందరిలోనూ నల్ల జాతి స్త్రీ, వ్యవసాయ కూలీ అత్యంత వ్యవస్థీకృత హింసకు బలవుతున్నారు అంటాడు 'విజార్డ్ ఆఫ్ క్రౌ' నవలలో. ఇరవై తొమ్మిదేళ్ళ కిందట హైదరాబాద్‌లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సంస్థ జాతుల సమస్య మీద నిర్వహించిన సదస్సులో పాల్గొనటానికి గూగీ ఈ దేశం వచ్చాడు. హుస్నాబాద్‌లో అమరుల స్మృతిలో నిర్మించుకున్న ఆసియాలోనే అతిపెద్దదైన స్థూపాన్ని పారవశ్యంతో చూసాడు. "మీకు కనీసం అమరుల జ్ఞాపకాలను నిలబెట్టుకునే స్వేచ్ఛ అయినా ఉంది," అని సంతోష పడ్డాడు. ఆనాటికే తాను కెన్యా విడిచి అమెరికాలో ప్రవాసిగా బ్రతుకుతున్న వైనాన్నీ, పుట్టిన నేల మీద 'మౌ మౌ' సాయుధ పోరాట కాలంలో ప్రాణాలను కోల్పోయిన సహచరులనూ యాది చేసుకున్నాడు. మళ్ళీ ఏడేళ్ళ క్రితం 2018లో హైదరాబాద్ వచ్చాడు. అప్పుడు తన బాల్య యాది చద్దిమూటను వెంట పెట్టుకుని వచ్చాడు. గూగీ కథ వింటుంటే బస్తర్ అడవుల్లోని ఆదివాసీ గూడేల్లో, తెలంగాణ మారుమూల పల్లెల్లో నీకూ నాకూ ఎదురైన ఆకలి, అవమానం, పీడన అంతా అద్దం ముందు నిలబడినట్టు ఉంటుంది.భాషా సామ్రాజ్య వాద పెత్తనం, యూరో సెంట్రిక్ ఆలోచనల శవ పేటికకు కొట్టిన మేకులు గూగీ రచనలు. స్వాభిమాన, ప్రతిఘటన పోరాటాలు ఉన్న ప్రతిచోటా ఆయన రచనలు అనువాదం అయ్యాయి. లక్షలాది అభిమానులకు, వేలాదిమంది పరిశోధకులకు కరదీపికగా మారాయి. ఆయన పరంపరకు వేలాదిమంది వారసుల పుట్టుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో ఛిద్రమైన తమ మూలాలను, కోల్పోయిన పూర్వీకుల జాడలను అక్షరీకరిస్తున్నారు. అంతేకాదు, ఆయన నలుగురు పిల్లలు కూడా రచనలను ప్రచురించారు. ఆయన కొడుకు ముకోమా వా థియాంగో పేరు మోసిన అకడమిక్. ఆఫ్రికన్ నవలా వికాసం, అస్తిత్వ రాజకీయాల మీద సాధికారత కలిగిన బుద్ధిజీవి. "నిన్ను నీవు సజీవంగా ఉంచుకోవటానికి ప్రతిఘటన ఉత్తమమైన మార్గం. అన్యాయాన్ని తిరస్కరించటమనే చిన్నపాటి రూపంలోనైనా సరే ప్రతిఘటించాలి. నీ మార్గం సరైనదని నువ్వు నమ్మితే, నీ నమ్మకాలపై నువ్వు స్థిరంగా నిలబడితే, అవే నీ ఉనికిని కాపాడతాయి," అని గూగీ బలంగా నమ్మాడు. ప్రపంచవ్యాప్తంగా పోరాడే జనుల పక్షాన తన రచనలను ఒక మద్దతు వాక్యంగా నిలబెట్టాడు. బాధిత స్వరంలో ఆయన రాజేసిన కొలిమి కెన్యన్ వాడల నుంచి బస్తర్ అడవుల దాకా సజీవం గానే ఉంది.

## ఏథర్ రిజ్టా రికార్డు.. విడుదలైన ఏడాదికే లక్ష యూనిట్ల అమ్మకాలు

భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విప్లవానికి నాంది పలికిన ఏథర్ ఎనర్జీ, ఇప్పుడు మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. వారి సరికొత్త ఫ్యామిలీ స్కూటర్ 'రిజ్టా', మార్కెట్లోకి అడుగుపెట్టిన కేవలం ఒక్క సంవత్సరంలోనే లక్ష యూనిట్లకు పైగా రిటైల్ అమ్మకాలు నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుంచి, రిజ్టా దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదార్లను ఆకట్టుకుంటూ ఏథర్ మార్కెట్ వాటాను అమాంతం పెంచింది. ఇదెలా సాధ్యమైంది? రిజ్టా ప్రత్యేకతలు ఏమిటి? తెలుసుకుందాం. భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ నుండి శుభవార్త. వారి ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా, మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోనే లక్ష యూనిట్ల రిటైల్ అమ్మకాల మైలురాయిని అధిగమించినట్లు ప్రకటించింది. ఏప్రిల్ 2024లో విడుదలైనప్పటి నుండి, దేశవ్యాప్తంగా కుటుంబ వినియోగదార్ల నుండి రిజ్టాకు విశేష ఆదరణ లభించింది. ఈ అద్భుత స్పందన ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరగడానికి దోహదపడింది. ఈ విజయవంతమైన ప్రయాణం గురించి ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్నీత్ ఫోకెలా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "రిజ్టాతో లక్ష యూనిట్ల మైలురాయిని చేరుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. భారతీయ కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన రిజ్టా, మా వ్యాపార పరిధిని విస్తరించడంలో, మరింత మంది కస్టమర్లతో అనుసంధానం కావడంలో కీలక భూమిక పోషించింది. ఇది కుటుంబ స్కూటర్‌కు అవసరమైన అన్ని అంశాలను కలిగి ఉంది: ఏథర్ ప్రత్యేకత అయిన గొప్ప డిజైన్‌తో కూడిన విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, తగినంత స్టోరేజ్, మెరుగైన భద్రతా ఫీచర్లు, ఇంకా రోజువారీ ప్రయాణాలను సులభతరం చేసే విశ్వసనీయత. మార్కెట్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోపే, రిజ్టా పలు రాష్ట్రాల్లో మా మార్కెట్ వాటాను గణనీయంగా పెంచింది. ఇది మా వినియోగదారుల వర్గాన్ని విస్తరింపజేసి, గతంలో మా ఉనికి తక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను వేగవంతం చేసింది" అని వివరించారు.

**రిజ్టా విజయానికి దోహదపడిన అంశాలు**

ఏథర్ నుండి వచ్చిన మొదటి కుటుంబ స్కూటర్ అయిన రిజ్టా, ఏథర్ ఉత్పత్తి శ్రేణిని విస్తరించింది. ఇది దేశంలోని అధిక శాతం వినియోగదార్ల విభాగానికి సేవ చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఆర్థిక సంవత్సరం 2025 రెండవ త్రైమాసికంలో డెలివరీలు ప్రారంభమైన తర్వాత, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి కీలక రాష్ట్రాల్లో ఏథర్ మార్కెట్ వాటా గణనీయంగా పెరిగింది. విడుదలైన నాటి నుండి, చాలా మంది కొనుగోలుదార్ల మొదటి ఎంపికగా రిజ్టా నిలిచింది. ఏథర్ మొత్తం అమ్మకాల్లో దాదాపు 60% వాటాను ఇది దక్కించుకుంది. స్మార్ట్ టెక్నాలజీ, సౌకర్యంతో కూడిన రోజువారీ వినియోగాన్ని సమతుల్యం చేసే అత్యాధునిక ఫీచర్ల ద్వారా ఇది వాహనదార్ల మనసు గెలుచుకుంది. అంతేకాకుండా, వాహన్ డేటా ప్రకారం, రిజ్టా, ఏథర్ 450 సిరీస్‌లు కలిసి ఏథర్‌ను దక్షిణ భారతదేశంలో ౘ1 బ్రాండ్‌గా నిలపడానికి సహాయపడ్డాయి.



**భద్రత, సౌకర్యవంతమైన ఫీచర్లు**

రైడింగ్ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, రిజ్టా అనేక భద్రత, కనెక్ట్ చేసిన ఫీచర్లను అందిస్తుంది. వీటిలో 56 లీటర్ల అండర్-సీట్ స్టోరేజ్, విశాలమైన, సౌకర్యవంతమైన సీటు, ఇంకా అనుకూలమైన ఫ్లోర్‌బోర్డ్ ఉన్నాయి. స్కిడ్‌కంట్రోల్ అనే ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్ ఇది కంకర, ఇసుక, నీరు లేదా నూనె వంటి తక్కువ ఘర్షణ ఉన్న ఉపరితలాలపై టైర్ పట్టు కోల్పోకుండా మోటర్ టార్క్‌ను నియంత్రిస్తుంది రిజ్టాలో కొత్తగా ప్రవేశపెట్టారు. ఇతర భద్రతా లక్షణాలలో టో థెఫ్ట్ అలర్ట్ ఉన్నాయి. ఇది స్కూటర్ కదలికలను యజమానికి తెలియజేస్తుంది. మీరు అకస్మాత్తుగా ఆగినప్పుడు వెనుక ఉన్న వాహనానికి హెచ్చరించడానికి టెయిల్ లైట్‌ను వేగంగా వెలిగించే ఎమర్జెన్సీ స్టాప్ సిస్టమ్ కూడా రిజ్టాకు ఉంది. అదనంగా, ఏథర్‌స్టాక్ 6 లో భాగమైన సాఫ్ట్‌వేర్ ఆధారిత 'లైవ్ లొకేషన్ షేరింగ్' ఫీచర్ ద్వారా రైడర్‌లు కేవలం కొన్ని క్లిక్‌లలోనే తమ స్థానాన్ని ముందుగా ఎంచుకున్న కాంటాక్ట్‌లతో పంచుకోవచ్చు. ఇది అత్యవసర పరిస్థితుల్లో భద్రతను పెంచుతుంది. సులభమైన నావిగేషన్ కోసం డాష్‌బోర్డ్ పై గూగుల్ మ్యాప్స్ కూడా ప్రదర్శితమవుతాయి.

## పతంజలి బిగ్ అప్‌డేట్..
## ఆ రోజే మొదటి త్రైమాసిక ఫలితాల విడుదల




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన మొదటి త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. బాబా రామ్‌దేవ్ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ 30 జూన్ 2025తో ముగిసిన త్రైమాసిక ఫలితాల ప్రకటనకు సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. కంపెనీ తన మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ఆగస్టు 14న విడుదల 2025న విడుదల చేస్తుందని తెలిపింది. ఆగస్టు 14న డైరెక్టర్ల బోర్డు సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందని స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కంపెనీ తెలిపింది.

**ఫలితాల తర్వాత ట్రేడింగ్ విండో క్లోజ్**

ఆగస్టు 14న ఆర్థిక ఫలితాలు ప్రకటించిన తర్వాత 48 గంటల పాటు ట్రేడింగ్ విండో క్లోజ్ కానుంది. అంటే ఈ సమయంలో కంపెనీతో సంబంధం ఉన్న ఏ ఇన్‌సైడర్ షేర్లను కొనుగోలు చేయలేరు లేదా విక్రయించలేరు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల ప్రకారం ఈ క్లోజింగ్ అమల్లో ఉండనుంది.

**వాటాదారులకు బోనస్ షేర్లు**

పతంజలి ఫుడ్స్ తన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను ఇవ్వబోతోంది. 2:1 బోనస్ షేర్లను జారీ చేయాలనే ప్రతిపాదనను తమ బోర్డు ఆమోదించిందని కంపెనీ జూలై 17న ప్రకటించింది. కంపెనీలో 1శాతం వాటా ఉంటే, అదనంగా 2షేర్లు ఉచితంగా లభిస్తాయి. అయితే, బోనస్ షేర్లకు రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించబడలేదు.

**4లో అదిరే లాభాలు**

మార్చి త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ మంచి ఫలితాలను నమోదు చేసింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంలో రూ. 206.3 కోట్లు ఉంటే ఈ సారి రూ. 358.5 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఆదాయం 17.8% పెరిగి రూ. 9,692.2 కోట్లకు చేరుకుంది. కంపెనీ కూడా అద్భుతంగా ఉంది. గతేడాది ఇదే సమయంలో రూ. 376.5 కోట్లు ఉండగా.. రూ. 37.1% పెరిగి రూ. 516.2 కోట్లకు చేరుకుంది. మెరుగైన వ్యయ నియంత్రణ, పెరుగుతున్న స్కేల్ కారణంగా, కంపెనీ నిర్వహణ మార్జిన్ కూడా 4.6% నుండి 5.3శాతానికి పెరిగింది.

## జియో యూజర్లకు గుడ్‌న్యూస్..
## రూ.51లకే 5% డేటా.. నెలరోజుల వ్యాలిడిటీ!




డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి. అలాగే..జియో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తూనే ఉంది. దేశంలో మొట్టమొదటి టెలికాం నెట్‌వర్క్ ప్రొవైడర్‌గా జియో అటువంటి ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రూ. 51 చెల్లించడం ద్వారా వినియోగదారులకు అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో 5% నెట్‌వర్క్ కవర్ ప్రాంతంలో నివసించే, 5% స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులకు ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. మీరు జియో కస్టమర్ అయితే అపరిమిత 5% డేటా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**జియో రూ.51 ప్లాన్ ప్రయోజనాలు**

జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. జియో రూ.51 ప్లాన్ వినియోగదారులకు డేటాను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్లాన్ 3%హై స్పీడ్ 4 డేటాతో పాటు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు ప్రత్యేకంగా 1.5% రోజువారీ డేటాతో కూడిన ప్లాన్‌కు వర్తిస్తుంది. ఇది 1 నెల వరకు చెల్లుతుంది. ఈ డేటా ప్లాన్‌ను ఈ కొనసాగుతున్న యాక్టివ్ ప్లాన్‌లతో కలపడం ద్వారా వినియోగదారులు అపరిమిత 5 డేటాను పొందవచ్చు. దీనితో పాటు జియో రూ.101, రూ.151 ప్లాన్‌ల సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటా కూడా అందించనుంది.

జియో రూ.101 ప్లాన్ 6% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ అన్ని రోజువారీ 1% డేటా ప్లాన్‌లకు చెల్లుతుంది. అదే సమయంలో రోజువారీ 1.5% డేటా ప్లాన్‌తో ఇది 2 నెలల చెల్లుబాటుతో చెల్లుతుంది. 4 హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత, ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో రూ.151 ప్లాన్ 9%+దీ% హై స్పీడ్ డేటాతో అపరిమిత 5% ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్ 2 నెలల చెల్లుబాటుతో రోజువారీ 1.5% డేటాతో కూడిన ప్లాన్‌తో చెల్లుతుంది. 4% హై స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64 %ఖఎజూం%కి పడిపోతుంది. జియో గత నెలలో రూ.198 ఖరీదు చేసే చౌకైన 5% ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. జియో రూ.198 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాలింగ్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో రోజువారీ 2 డేటా సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ రోజుకు 100 ప్రయోజనాన్ని అందిస్తుంది. ఈ ప్లాన్ 14 రోజుల పాటు ఉంటుంది. ఈ ప్లాన్ అపరిమిత 5% డేటా ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ ఇతర ప్రయోజనాల్లో జియోటీవీ, జియోఏఐక్లౌడ్‌లకు యాక్సెస్ ఉన్నాయి. హై స్పీడ్ డేటా పరిమితి పూర్తయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64%కి పడిపోతుందని గమనించాలి.

## సడెన్‌గా మీ అకౌంట్‌లో రూ.కోటి జమయితే ఏం
## చేయాలో తెలుసా..? లేదంటే చిక్కుల్లో పడతారు సుమా..




అకస్మాత్తుగా మీ ఖాతాలోకి కోట్ల రూపాయలు వస్తే.. మీరేం చేస్తారు. ఖర్చు చేస్తారా..? అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే. డిజిటల్ యుగంలో, ప్రతి లావాదేవీ ట్రాక్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో డబ్బును వేరే అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. ఒక్కోసారి ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. వాటిని చూసి మనమే ఆశ్చర్యపోతాం.. ఉన్నట్లుండి బ్యాంక్ అకౌంట్‌లో కోట్లు జమ అవుతాయి. ఎక్కడి నుంచి వచ్చాయో కూడా మనకు తెలియవు. ఇప్పటికే ఇటువంటి ఘటనలు చాలా సార్లు విని ఉండొచ్చు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఇటువంటి ఘటనే జరిగింది. గ్రేటర్ నోయిడాలోని దంకౌర్‌లో మరణించిన ఒక మహిళ ఖాతాలోకి కోట్ల రూపాయలు డిపాజిట్ అయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవేళ మీకే ఇలా అకౌంట్‌లో ఉన్నట్టుండి కోట్ల డబ్బు డిపాజిట్ అయితే మీరు ఏం చేస్తారు. ఆ అకౌంట్ నుంచి డబ్బు ఖాళీ చేస్తారా..? ఒకవేళ మీరు అలా చేస్తే చిక్కుల్లో పడినట్లే.. అలా చేయడం వల్ల మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడవచ్చు.. చివరకు జైలుకు కడా వెళ్లాల్సి రావచ్చు. నేటి డిజిటల్ యుగంలో ప్రతి లావాదేవీ రికార్డ్ అయి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీ అకౌంట్‌లో పడ్డ అమౌంట్‌ను ఖర్చు చేస్తే దర్యాప్తు సంస్థలు దానిని సులభంగా ట్రాక్ చేయగలవు. అందుకే అలా డబ్బు పడిన వెంటనే ఫిర్యాదు చేయాలి. మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని హెల్ప్ విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేయండి. మీ ఫిర్యాదులో లావాదేవీ %×ణ%ని చేర్చడం మర్చిపోవద్దు. లేదా మీరు నేరుగా బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు.

**ఆర్బీఐ పోర్టల్‌లో ఫిర్యాదు ..**

అదే సమయంలో చట్టపరమైన చిక్కుల్లో పడొద్దని అనుకుంటే ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లి “ఫిర్యాదును సమర్పించు”పై క్లిక్ చేసి కంప్లైంట్‌ను ఫైల్ చేయండి. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత.. మీకు ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్ వస్తుంది. దానిని మిస్ చేయకుండా దగ్గర ఉంచుకోవాలి. భవిష్యత్తులో ఏదైన దర్యాప్తు జరిగినప్పుడు మీకు అది ఎంతో ఉపయోగపడుతుంది.

**పాస్‌వర్డ్‌లను మార్చండి**

కొన్ని సార్లు డబ్బు జమ చేసి అకౌంట్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భంలో సడెన్‌గా డబ్బు మీ అకౌంట్‌లో పడితే.. మీ అన్ని బ్యాంకింగ్ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ యొక్క పాస్‌వర్డ్‌లను మార్చండి. దీంతో పాటు టూ ఫ్యాక్టర్ సెక్యూరిటీ ఫీచర్‌ను ఆన్ చేయండి.లా చేయడం ద్వారా, మీ ఖాతాలలో దేనినైనా హ్యాక్ చేసే ప్రయత్నం జరిగితే.. అది విఫలమవుతుంది.

## మీకు ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా?
# మూత్రపిండాల సమస్య కావచ్చు!



మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. ఉదయం నిద్ర లేవగానే.. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, అవసరమైన పోషకాల సమతుల్యతను కూడా కాపాడుతాయి. కానీ కొన్నిసార్లు శరీరంలోని ఈ ముఖ్యమైన అవయవం ఇబ్బంది పడుతూ ఉంటుంది. కానీ దాని నష్టం సంకేతాలను మనం అర్థం చేసుకోలేము. ఈ నిర్లక్ష్యం ప్రమాదకరం కావచ్చు. ఆ సంకేతాలు ఏమిటి? మన మూత్రపిండాల ఆరోగ్యం గురించి మనం అప్రమత్తంగా ఉండాలి.

**ముఖం మీద వాపు:**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మీ కళ్ళ చుట్టూ, మీ ముఖం మీద వాపు కనిపిస్తే, అది మూత్రపిండాల దెబ్బతింటుందని హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరంలో సోడియం, ద్రవం సమతుల్యతను నియంత్రిస్తాయి. అవి సరిగ్గా పనిచేయలేనప్పుడు కణజాలాలలో ద్రవం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది వాపుకు కారణమవుతుంది.

**మూత్రంలో నురుగు**

ఉదయం నిద్ర లేచిన తర్వాత మూత్రం నురుగుగా ఉంటే, అది మూత్రపిండాలు దెబ్బతిన్నాయనడానికి సంకేతం కావచ్చు. శరీరంలో అవసరమైన ప్రోటీన్లను నిర్వహిస్తూనే మూత్రపిండాలు వ్యర్థాలను తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేనప్పుడు ప్రోటీన్ లీక్ కావడం ప్రారంభమవుతుంది. ఇది ఈ సమస్యకు దారితీస్తుంది.

**ఉదయం అలసిపోయినట్లు అనిపిస్తుంది**

ఉదయం నిద్ర లేచిన తర్వాత శరీరం అలసిపోయినట్లు అనిపిస్తే, అది మూత్రపిండాలు దెబ్బతింటున్నాయనే హెచ్చరిక కావచ్చు. మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేయనప్పుడు ఈ విషపదార్థాలు రక్తంలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా అలసట, ఏకాగ్రత పెట్టడంలో ఇబ్బంది మొదలైనవి అనుభూతి చెందుతాయి.

**చర్మం పొడిబారడం, దురద**

మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. చర్మం పొడిగా లేదా దురదగా మారవచ్చు. ఈ సమస్య ఉదయం పూట ఎక్కువగా అనిపించవచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాల సమతుల్యతను కాపాడుతాయి. మురికిని తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం వల్ల శరీరంలోని ఈ రెండు మూలకాల సమతుల్యత చెదిరిపోతుంది.

**దుర్వాసనజి**

ఉదయం నిద్ర లేవగానే దుర్వాసన రావడం కూడా మూత్రపిండాల సమస్యను సూచిస్తుంది. మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోవడం వల్ల, రక్తంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది దుర్వాసనకు దారితీస్తుంది. ఈ పరిస్థితిని యురేమిక్ ఫ్యాట్ అంటారు.

**మూత్రంలో రక్తం**

మూత్రంలో రక్తం చూసి ప్రజలు తరచుగా భయపడతారు. కానీ ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లేదా మూత్రపిండాల రాళ్ల వల్ల సంభవించవచ్చు. అయితే, నొప్పి లేకుండా మూత్రంలో రక్తస్రావం అనేది మూత్రపిండ కణ క్యాన్సర్ లేదా మూత్రాశయ క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధికి సంకేతం కావచ్చు.

**ఆకలి లేకపోవడం, అలసట**

ఆకలి లేకపోవడం, అలసట సాధారణ లక్షణాలు. కానీ రోగి మూత్రపిండాల వ్యాధి ముదిరిన దశలో ఉన్నప్పుడు ఈ లక్షణాలు కనిపించవచ్చు. ఇది రక్తహీనత పరిస్థితి కారణంగా జరుగుతుంది.

## గుమ్మడి విత్తనాలు ఆరోగ్యానికి మంచివే..
# కానీ వీరికి మాత్రం విషంతో సమానం! బీకేర్ ఫుల్..



గుమ్మడి గింజలను క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం.. గుమ్మడికాయ గింజలు ఆరోగ్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ విత్తనాలలో విటమిన్ ఎ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి2, ఫోలేట్, బీటా-కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానిక మంచిది. కానీ మంచిదికదాని అతిగా తీసుకుంటే అమృతం కూడా విషంగా మారుతుందని మీరు వినే ఉంటారు. ఈ విషయంలో గుమ్మడికాయ గింజలకు ఎలాంటి మినహాయింపులేదు. వీటిని ఎక్కువగా తినడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుమ్మడి గింజల దుష్ప్రభావాలు ఇవే..**

ఆరోగ్యానికి మంచి చేసే గుమ్మడి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వాటిని అధికంగా తినడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు సంభవిస్తాయని నిపుణులు అంటున్నారు. గుమ్మడి గింజలను అధికంగా తీసుకోవడం వల్ల కొంతమంది బరువు పెరిగే అవకాశం ఉంది. గుమ్మడి గింజలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు రావచ్చు. గుమ్మడి గింజల అలెర్జీ ఉంటే, వాటిని తీసుకోవడం తగ్గించడం మంచిది. ఈ విత్తనాలను అధికంగా తీసుకోవడం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, దగ్గు వస్తుంది. గుమ్మడికాయ గింజలను తరచుగా తీసుకోవడం వల్ల కొంతమందిలో రక్తపోటు తగ్గుతుంది. కాబట్టి ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు వీటిని తినకపోవడమే మంచిది. గుమ్మడి గింజలను చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఈ విత్తనాలు పిల్లల గొంతులో చిక్కుకునే అవకాశం ఉంది. పెద్దలు కూడా దీన్ని సరిగ్గా నమిలి, తిని మింగాలి. గుమ్మడికాయ గింజలను సరిగ్గా తీసుకుంటేనే వాటి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల మంచి కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. కాబట్టి వీటిని తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సలాడ్లు, గ్రానోలా బార్లు, స్మూతీస్ వంటి ఆహారాల్లో గుమ్మడికాయ గింజలను తీసుకోవచ్చు. వీటిని తేలికగా వేయించి కూడా తీసుకోవచ్చు. ఈ కంటెంట్ సాధారణ సమాచారం మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## వెన్ను, నడుము నొప్పితో ఇబ్బంది పడుతున్నారా..
# రిలీఫ్ కోసం ఈ యోగాసనాలు ట్రై చేయండి



చాలా సార్లు బరువైన వస్తువులను ఎత్తడం లేదా కూర్చునే విధానంలో మార్పు వలన వెన్నునొప్పి సమస్య వస్తుంది. వాస్తవంగా చెప్పాలంటే ఈ రోజుల్లో ఈ సమస్య చాలా సర్వ సాధారణం అయిపోయింది. దీని కారణంగా ప్రజలు తమ రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక వెన్నునొప్పి సమస్య నుంచి ఉపశమనం కోసం మీరు ఏ యోగాసనాలను ప్రయత్నించవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. రోజంతా ఆఫీసులో డెస్క్ దగ్గర కూర్చుని పని చేసే వ్యక్తులు తరచుగా వెన్నునొప్పితో బాధపడుతుంటారు. ఎందుకంటే రోజంతా కూర్చొని పని చేయడం వల్ల శరీరం కదలదు.. పైగా కూర్చునే భంగిమలో తేడా ఉండడం వలన వెన్నునొప్పి మొదలవుతుంది. కొన్నిసార్లు దీనికి కారణం బరువైన వస్తువులను ఎత్తడం కూడా కావచ్చు. అటువంటి పరిస్థితిలో యోగా సహాయం తీసుకోవడం వలన మంచి రిలీజ్ లభిస్తుంది. కొన్ని యోగాసనాలు మీ కండరాలను సడలించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా వెన్నెముక కూడా బలపడుతుంది. ఇది వెన్నునొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. యోగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం కలిగించే కొన్ని యోగాసనాల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. భుజంగాసనం భుజంగాసనం చేయడానికి.. మీ పొట్టపై పడుకుని, మీ చేతులను మీ భుజాల దగ్గర ఉంచి, మీ శరీరాన్ని పైకి ఎత్తండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల కండరాలు బలపడతాయి. వెన్నునొప్పి కూడా ఉపశమనం పొందుతుంది. ఈ ఆసనం ప్రతిరోజూ చేయడం వల్ల మీ శరీరం ఫిట్‌గా ఉంటుంది. శలభాసన ఈ ఆసనం వేయడానికి మీ పొట్టపై పడుకుని, మీ కాళ్ళు, ఛాతీ రెండింటినీ పైకి లేపండి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. వెన్నునొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆసనం నడుము, వీపు, తొడల కండరాలను బలపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరంలో వశ్యతను పెంచడంలో సహాయపడుతుంది. బాలసనం బాలసనాన్ని చైల్డ్ పోజ్ అని కూడా అంటారు. దీని కోసం ముందుగా నేలపై మోకాళ్లపై కూర్చుని.. ఆపై మీ మోకాళ్లను కొద్దిగా బయటికి విస్తరించండి. మీ శరీరాన్ని ముందుకు వంచి మీ నుదిటిని నేలపై ఉంచండి. మీ చేతులను మీ తొడల దగ్గర ఉంచి ముందుకు చాపండి. ఈ యోగాసనాన్ని చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, వెన్నునొప్పి తగ్గుతుంది. తాడాసనం ఎత్తు పెరగని పిల్లలకు తాడాసనం చాలా మంచిదే అయినప్పటికీ.. మీ నడుములో నొప్పి ఎక్కువగా ఉంటే మీరు కూడా ఈ ఆసనం వేయవచ్చు. దీని కోసం నిటారుగా నిలబడి మీ రెండు చేతులను పైకి లేపండి. తుడుస్తున్నట్లు కల వస్తుందా.. దీని అర్థం ఏమిటో తెలిస్తే ఎగిరిగంతే ఆరోగ్యానికి మేలని తులసి ఆకులు నమిలేస్తున్నారా ఎంత ప్రమాదమో తెలుసా పంచ ముఖి ఆంజనేయస్వామిని ఇలా పూజించండి.. అపజయం మీ దరి చేరదు సృష్టిలో విచిత్రమైన సంఘటన పుట్టిన వెంటనే తల్లిని తినే జీవిఏమిటంటేశవాసన వెన్నునొప్పి నుంచి ఉపశమనం పొందడానికి ఇది సులభమైన మార్గం. దీని కోసం మీరు మీ వీపుపై నేరుగా పడుకుని.. మీ శరీరాన్ని పూర్తిగా వదులుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి, మనసుకు విశ్రాంతినిస్తుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది

# హొయలు పోతున్న ముద్దుగుమ్మ







స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో 2019లో బాలీవుడ్ కి పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది, కానీ ఆ వెంటనే కరోనా కారణంగా సినిమా ఇండస్ట్రీ స్తంభించి... ఆమెకు మరిన్ని ఆఫర్లు రాలేదు. 2022లో విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన లైగర్ సినిమాలో ఈ అమ్మడు హీరోయిన్గా నటించింది. తెలుగుతో పాటు బాలీవుడ్ లోనూ ఆ సినిమాతో మంచి గుర్తింపు వస్తుందని చాలా ఆశ పడింది. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. సినిమా ప్రారంభమైనప్పటి నుండి తెలుగులోనూ ఆమె గురించి ప్రచారం జరిగింది, కానీ సినిమా విడుదలైన తర్వాత ఇలాంటి పాత్రను ఎలా అనన్య పాండే ఒప్పుకుంది అంటూ చాలా మంది విమర్శించారు. కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? బాలీవుడ్ లోనూ ఈమెకి ఆ సినిమా కారణంగా నెగటివ్ రెస్పాన్స్ వచ్చింది. దాంతో సౌత్ నుండి మరిన్ని అవకాశాలు వచ్చినా కూడా అనన్య పాండే సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చింది. మెల్లమెల్లగా బాలీవుడ్లో సినిమాలు చేసుకుంటూ అక్కడ స్టార్ హీరోయిన్గా నిలదొక్కుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఈ సంవత్సరం ఇప్పటికే కేసరి చాప్టర్ 2 సినిమాలో నటించిన విషయం తెలిసిందే, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన దక్కించుకున్నప్పటికీ ఈమెకి నటిగా పరవాలేదు అన్నట్లు గుర్తింపును తెచ్చి పెట్టింది. వెండి ఏతెరపై మాత్రమే కాకుండా బుల్లి తెరపై కూడా ఈమె తన సత్తాను చాటేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ముఖ్యంగా కొన్ని రియాల్టీ షోలో పాల్గొనడం ద్వారా ఎప్పటికప్పుడు జనాలు కనిపిస్తూ వస్తోంది. అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే స్థానం బాలీవుడ్ లో ఈ అమ్మడు భవిష్యత్తులో మంచి స్టార్ హీరోయిన్గా వెలుగు వెలుగుతోంది అంటూ చాలా మంది నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్లే ఈ అమ్మడు బాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే సోషల్ మీడియా ప్లాట్ఫారం ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ లో యాక్టివ్ గా కనిపిస్తూ ఉంటుంది. ఇంస్టాగ్రామ్ లో ఈమె షేర్ చేసే ఫోటోలు కారణంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు వరుసగా అందాల ఆరబోత ఫోటో షూట్లని సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేస్తూ వస్తుంది. తాజాగా ఈ ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి ఈమె స్కిన్ షో చేసిన ప్రతి ఫోటో షూట్ సూపర్ హిట్ అన్నట్లుగా నిలుస్తాయి. ఈ ఫోటో షూట్ లో కూడా హొయలు పోతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. దాంతో ఈ అమ్మడి అందానికి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. ముగింపు వేళ బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా? అందంగా ఎవరైనా ఉంటారు, కానీ ఫోటోలకి తగ్గట్లుగా అందంగా కనిపించడం చాలా కొద్ది మందికే సాధ్యమవుతుంది, అనన్య పాండే ఆ విషయంలో ఎప్పటికప్పుడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత ఫోటోలతో ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ అలరిస్తూ వస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు మాత్రమే కాకుండా మరో రెండు మూడు సినిమాలు చర్చలు దశలో ఉన్నాయి. ఇండస్ట్రీలో ఈమెకి ఉన్న పరిచయాలు అలాగే బ్యాక్ గ్రౌండ్ కారణంగా వరుస సినిమా ఆఫర్లు దక్కుతున్నాయి. పైగా అందంతో పాటు అభినయంతో కూడా మెప్పిస్తున్న కారణంగా భవిష్యత్తులో ఈమె బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకొనే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో లైగర్ సినిమాతో నిరుత్సాహపరిచినప్పటికీ ఈమెకి టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు, అందుకే తెలుగులో ముందు ముందు మరిన్ని సినిమాలు ఏమి చేస్తే చూడాలని

# స్టార్ ను ఎలా అయ్యానో తెలియదు



ఎన్నో ఏళ్ల నుంచి బాలీవుడ్ లో స్టార్ హీరోగా కొనసాగుతున్న ఆమిర్ ఖాన్ తన కెరీర్లో ఎన్నో సినిమాలతో డిఫరెంట్ డిఫరెంట్ ప్రయోగాలు చేశారు. ఆయన సినిమాల ఎంపిక మొదట్నుంచి కూడా చాలా కొత్తగా ఉండేది. అయితే ఆ ప్రయోగాల్లో కొన్ని సినిమాలు హిట్లుగా నిలిస్తే, మరికొన్ని మాత్రం బెడిసికొట్టాయి. అయినప్పటికీ ఆమిర్ ప్రయోగాలు చేయడం మానలేదు. ఎన్నో రిస్కులు తీసుకున్నా రీసెంట్ గా 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ఈవెంట్ కు హాజరైన ఆమిర్ కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేయగా, ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాను స్టార్డమ్ విషయంలో, సినిమాల సెలక్షన్ విషయంలో, తన కెరీర్ లో తీసుకున్న రిస్కుల గురించి మాట్లాడారు. తానెలా స్టార్ ఎలా అయ్యానో తనకే తెలియదని, స్టార్డమ్ కు కావాల్సిన రూల్స్ ను తాను చాలా సార్లు బ్రేక్ చేశానని చెప్పారు. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ తాను లగాన్, సర్ఫరోష్, తారే జమీన్ పర్ లాంటి ఎన్నో ఎక్స్పెరిమెంటల్ మూవీస్ ను చేశానని, వాటిని ఆడియన్స్ ఆదరిస్తారా లేదా తనకప్పుడు తెలియదని సోషల్ మెసేజ్ తో సినిమాలు చేయడం తనకు ఇష్టముండదని, అలా చేయడానికి తానేమీ కార్యకర్తను కాదని, మొదటి నుంచి కూడా తనకు కథలు చెప్పడమంటే ఇష్టమని, తన సినిమాల్లో ఏదైనా మెసేజ్ ఉన్నా అది కాకతాళీయమేనని చెప్పారు. థియేటర్లకు వచ్చేది పాఠాలు వినడానికి కాదు కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? ఆడియన్స్ థియేటర్లకు వచ్చేది పాఠాలు నేర్చుకోవడానికి కాదని, వాళ్లు థియేటర్లకు వచ్చేది ఎంటర్టైన్మెంట్ కోసమేనని, తన బాధ్యత ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, తన మొదటి టార్గెట్ వినోదమేనని, ట్రెండ్ చూసి సినిమాలు చేయడం తనకు అలవాటు లేదని, అప్పట్లో గజినీ మూవీ చేసేటప్పుడు చాలా మంది తనకు ఆ మూవీ చేయొద్దని చెప్పారని, యాక్షన్ సినిమాలు ట్రెండ్ కాదన్నారని, కానీ ఆ మూవీ రిలీజయ్యాక యాక్షన్ కూడా ఫ్యాషన్ అయిపోయిందని చెప్పారు. గత కొన్నాళ్లుగా నిర్మాణంపై ఫోకస్ చేయడంతో నటుడిగా ఎక్కువ ఫోకస్ చేయలేకపోయానని, ఇకపై నిర్మాణంపై కాకుండా యాక్టింగ్ పైనే ఫోకస్ చేయనున్నట్టు ఆమిర్ తెలిపారు.

# కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు?



సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ఈ మధ్య వరుస ఫ్లాపులను ఎదుర్కొంటుంది. గత కొన్నాళ్లుగా కీర్తి నుంచి వచ్చిన ఏ సినిమాలూ తెలుగులో పెద్దగా ఆడటం లేదు. రీసెంట్ గా కీర్తి నటించిన రివాల్వర్ రీటా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాలతో రిలీజైన రివాల్వర్ రీటా కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయింది. ఫలితం లేకుండా పోయిన కీర్తి ప్రమోషన్స్ స్వయంగా కీర్తి సురేష్ ఈ చిత్ర ప్రమోషన్స్ లో పాల్గొని సినిమాను ప్రమోట్ చేసినప్పటికీ అది కూడా ఏ మాత్రం మెరుగైన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది. ఇంకా చెప్పాలంటే చాలా మందికి అసలు ఆ సినిమా ఒకటి రిలీజైంది అని కూడా తెలియదు. దానికి తోడు సినిమాలో కంటెంట్ కూడా పెద్దగా క్లిక్ అవకపోవడంతో రివాల్వర్ రీటా మొదటి రోజే డిజాస్టర్ గా నిలిచింది. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ కీర్తి ఖాతాలో మరో ఫ్లాపు రివాల్వర్ రీటా రిజల్ట్ తో కీర్తి మరోసారి తన ఖాతాలో ఫ్లాపును వేసుకుంది. దీంతో కీర్తి తనకు సక్సెస్ ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురుచూస్తోంది. మొన్నామధ్య కీర్తి తెలుగులో చేసిన ఉప్పు కప్పురంబు సినిమా కూడా డైరెక్ట్ గా ఓటీటీలో రిలీజవగా, అది కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఇక రఘుతాత మూవీ కూడా అంతే, సినిమా కూడా ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కాగా కీర్తి భోళాశంకర్ తర్వాత తెలుగులో డైరెక్ట్ సినిమాలు చేసింది లేదు. పెళ్లి తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న కీర్తి సురేష్ ఇప్పుడా గ్యాప్ ను పూరించాలని వరుస సినిమాలను లైన్ లో పెట్టి అందులో భాగంగానే రివాల్వర్ రీటాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తే, అది కాస్తా ఫ్లాపుగా నిలిచింది. ప్రస్తుతం కీర్తి విజయ్ దేవరకొండ సరసన దిల్ రాజు బ్యానర్ లో ఓ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా అయినా కీర్తికి మంచి సక్సెస్ ను అందిస్తుందేమో చూడాలి.



# అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే

స్థానం

ఇండియన్ సినీ వరల్డ్ లో సత్తా చాటిన కాంతార చాప్టర్1 ఇప్పుడు మరోసారి వార్తల్లోకెక్కింది. రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా రూపొందింది.

ఇండియన్ సినీ వరల్డ్ లో సత్తా చాటిన కాంతార చాప్టర్1 ఇప్పుడు మరోసారి వార్తల్లోకెక్కింది. రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తూ నటించిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా రూపొందింది. అన్ని రకాల ఆడియన్స్ ను అలరించి బాక్సాఫీస్ వద్ద భారీ సక్సెస్ ను అందుకున్న కాంతార1 రిలీజ్ తోనే దేశవ్యాప్తంగా రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లను అందుకోవడమే కాకుండా కెజిఎఫ్2 తర్వాత కన్నడ ఇండస్ట్రీలో రెండో అతి భారీ హిట్ గా నిలిచింది. రిలీజైన వారానికే ఓటీటీలోకి.. అక్కడైనా హిట్ చేస్తారా? డీల్ వల్ల ఆలస్యమైన హిందీ ఓటీటీ రిలీజ్ ఆడియన్స్ తో పాటూ క్రిటిక్స్ నుంచి కూడా ప్రశంసలందుకున్న కాంతార1 అక్టోబర్ 31 నుంచే ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. కాంతార1 తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ వెర్షన్లు అక్టోబర్ 31 నుంచే ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కు రాగా, హిందీ వెర్షన్ మాత్రం కాస్త ఆలస్యంగా ఓటీటీలో రిలీజైంది. మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం హిందీ వెర్షన్ థియేట్రికల్ రిలీజ్ తర్వాత కనీసం 8 వారాలైనా పూర్తవాలి. క్లాప్ కొట్టక ముందే ఓటీటీ ఫిక్స్...! టాప్2 ప్లేస్ లో కాంతార1 రీసెంట్ గా గురువారం నుంచి కాంతార చాప్టర్1 హిందీ వెర్షన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రాగా, ఈ మూవీ రిలీజైన రెండు రోజుల్లోనే డబ్బింగ్ వెర్షన్ డిజిటల్ ప్లాట్ఫామ్ యొక్క ఇండియన్ చార్ట్స్ లో టాప్2 ప్లేస్ ను దక్కించుకుని మరోసారి కాంతార1 వార్తల్లో నిలిచింది. ఈ చార్ట్స్ లో మనోజ్ బాజ్‌పాయి నటించిన సెన్సేషనల్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్3 మొదటి ప్లేస్ లో ఉంది. కాంతార చాప్టర్1 లోని దేవతారాధన, గ్రామీణ సంప్రదాయాలు, అటవీ సంస్కృతి, యాక్షన్ సీన్స్ సినిమాను నెక్ట్స్ లెవెల్ కు చేర్చగా ఈ సీన్స్ అన్నీ నార్త్ ఆడియన్స్ కు విపరీతంగా నచ్చాయి. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని హొంబలే ఫిల్మ్స్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మించగా, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఏదేమైనా సినిమాలో మంచి కంటెంట్ ఉంటే కేవలం బాక్సాఫీస్ వద్దే కాకుండా ఓటీటీ తో కూడా సెన్సేషన్ సృష్టించొచ్చని కాంతార1 ప్రూవ్ చేసింది.

# ముగింపు వేళ బేబమ్మ బ్లాక్ బస్టర్ కొట్టేనా?

కస్టడీ తో కృతిశెట్టి అలియాస్ బేబమ్మ కోలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ ఈ సినిమా అమ్మడికి నిరాశనే మిగిల్చింది. ఆమెతో పాటు, నాగ చైతన్యకు కస్టడీ కలసి రాలేదు. తెలుగు, తమిళ్ లో రూపొందిన సినిమా రొటీన్ థ్రిల్లర్ చిత్రంగా బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. అప్పటికే కృతిశెట్టి తెలుగు సినిమాలతో ఫ్లాప్ లు ఎదుర్కొ టుంది. కస్టడీ తో హిట్ అందుకుంటే? అక్కడైనా స్థిరపడొచ్చు అన్న ఆలోచనలో ఉంది. కానీ పరాజయం ఆలోచనలో పడేసింది. దీంతో మలయాళంలో ఎంట్రీ ఇచ్చింది. అక్కడ మాత్రం ఏఆర్ ఎమ్ తో గత ఏడాది మంచి విజయాన్నే అందుకుంది. పిక్ టాక్: హొయలు పోతున్న ముద్దుగుమ్మ రెండు క్రేజీ ప్రాజెక్ట్ లతో: కానీ అమ్మడు ఇంకా అక్కడ సెకెండ్ ప్రాజెక్ట్ కి సైన్ చేయలేదు. మరి కొత్త ఏడాదైనా మాలీవుడ్ నుంచి గుడ్ న్యూస్ చెబుతుందేమో చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే అమ్మడు తాజాగా రెండు తమిళ సినిమాలతో ప్రేక్షకుల ముం దుకు రావడానికి రెడీ అవుతుంది. అవి రెండు ఒకే నెలలో విడుదల కావడం విశేషం. ఇంతకీ ఏంటా ప్రాజెక్ట్ లు అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీ హీరోగా నలన్ కుమార్ స్వామి దర్శకత్వంలో వా వాతయార్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తున్నార టైటిల్ లో అనువాదమైంది. ఇందులో హీరోయిన్ గా కృతి శెట్టి నటించింది. కీర్తికి సక్సెస్ దక్కేదెప్పుడు? డిసెంబర్ లోనే రెండు రిలీజ్ లు: ఈ చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 5న చిత్రం రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కార్తీ నుంచి మరో పక్కా ఎంటర్ టైనర్ ఖాయమనే పాజిటాక్ మొదలైంది. అలాగే కోలీవుడ్ యువ సంచలనం ప్రదీప్ రంగనాథ్ కి జోడీగా లవ్ ఇన్సురెన్స్ కంపెనీ లోనూ కృతిశెట్టి నే హీరోయిన్ గా నటించింది. విగ్నేశ్ శివన్ దర్శకత్వం వహించిన సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వీలు పడలేదు. ఎట్టకేలకు అన్ని పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 18న ఈచిత్రం రిలీజ్ అవుతుంది. అక్కడ ఫ్యామిలీ మ్యాన్ తర్వాత కాంతార1కే స్థానం కొత్త ఏడాది ముంగిట కొట్టేనా? తెలుగులోనూ ఈ సినిమా పెద్ద ఎత్తున రిలీజ్ అవుతుంది. టాలీవుడ్ యువతలో ప్రదీప్ కి మంచి క్రేజ్ ఉంది. ఈ నేప థ్యంలో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమాలో నయనతార కూడా గెస్ట్ రోల్ పోషించడంతో? మరింత హైప్ క్రియేట్ అవుతుంది. ఇలా రెండు తమిళ సినిమాలతో కృతి శెట్టి ఒకే నెలలో ప్రేక్షకుల ముందు కొస్తుంది. ఇంత వరకూ అమ్మడి కెరీర్ లో ఇలాంటి రిలీజ్ సన్నివేశం చోటు చేసుకోలేదు. దీంతో కృతి ఎంతో ఎగ్జైట్ అవుతుంది. ఈ సినిమా ఫలితాలు కృతి శెట్టికి కీలకమే. ఇవి విజయం సాధిస్తే తమిళ్ లో బిజీ అవ్వడానికి అవకాశం ఉంటుంది. మరి కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టే ముందు అమ్మడి సౌండింగ్ ఎలా ఉంటుందో చూడాలి.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com